
# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 4 సంచిక - 09 కృష్ణా/విజయవాడ సెప్టెంబర్ - 2023 పేజీలు - 36 రూ.20.00




## చరిత్ర సృష్టించిన చంద్రయాన్ 3




పెండింగ్ జీతాల సమస్యపై విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం



ఉమ్మడి సర్వీసు రూల్సు అంశంపై విద్యాశాఖ మంత్రితో ఫ్యాప్టో సమావేశం




వర్క్ అడ్జస్ట్‌మెంట్ నిలుపుదల కోరుతూ పాఠశాల విద్య కమీషనర్‌కు ప్రాతినిధ్యం



మోడల్ స్కూల్ సమస్యలపై జెడి సర్వీసెస్‌కు ప్రాతినిధ్యం



బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను తప్పించాలని ఎస్‌సిఇఆర్‌టి డైరక్టర్‌కు ప్రాతినిధ్యం



జీతాల చెల్లింపు కోరుతూ జెడి సర్వీసెస్‌కు ఫ్యాప్టో ధర్నా నోటీసు



క్యాడర్ స్ట్రెంగ్త్ అప్‌డేషన్ త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా డిటిఎ, ఫైనాన్స్, స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులకు ప్రాతినిధ్యం




మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు




ఎస్‌టిఎఫ్ఐ సౌత్‌జోన్ స్టడీ సర్కిల్‌లో పాల్గొన్న యుటియఫ్ ప్రతినిధులు




యుటియఫ్ ఆగిరిపల్లి భవనానికి కా॥ కృష్ణ సుందరరావు భవనంగా నామకరణం

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**సంపాదక వర్గం**

**ఎన్.కుమార్ రాజా**

ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**

కె.ఎస్.ఎస్.ప్రసాద్

నక్కా వెంకటేశ్వర్లు

ఐ.ప్రసాదరావు

ఎం.జోగిరాజు

ఎం.లలితశ్రీ


ఈ సంచికలో...


| | |
|---|---|
| పోస్టు మళ్ళీ పోయింది | - 04 |
| చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం | - 05 |
| రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు | - 07 |
| తెలుగు భాషా దినోత్సవం సాక్షిగా .... | - 09 |
| సామాజిక చైతన్యాన్ని నింపిన ఎస్‌టిఎఫ్ఐ | - 11 |
| యుటియఫ్ ప్రాతినిధ్యాలు | - 13 |
| జిల్లాల మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు | - 15 |
| అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం | - 17 |
| హేతువు - అన్వేషణ చేయాలి | - 18 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| సదస్సులు - సమావేశాలు | - 20 |
| యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాలు | - 21 |
| నిరసనలు - ప్రదర్శనలు | - 24 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 29 |



| | | |
|---|---|---|
| 5 సం॥ చందా : | ` | 850-00 |
| 2 సం॥ చందా : | ` | 375-00 |
| సం॥ చందా : | ` | 200-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBIN0534641**

**ఐక్యఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# స్వర్ణోత్సవ సంబరాలకు సిద్ధమవుదాం

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఆవిర్భవించి 49 వసంతాలు గడిచింది. 1974 ఆగష్టు 10న ఆవిర్భవించిన ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఇటీవలే 50వ ఏట అడుగిడింది. ఈ స్వర్ణోత్సవ సంబరాలను యేడాది పొడుగునా నిర్వహించుకోవాలి. భవిష్యత్ సమరశీల పోరాటాలకు ఊపిరిపోయాలి.

యుటియఫ్ ఆవిర్భవించిన నాటికి రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యమం చీలికపేలికలుగా ఉండేది. ఒక చారిత్రక అవసరంగా ఏర్పడిన ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అచిర కాలంలోనే అన్ని ప్రాంతాల, మేనేజ్‌మెంట్ల, కేడర్ల ఉపాధ్యాయులను కలుపుకుని తిరుగులేని సంఘంగా ఉద్భవించింది. చెన్నుపాటి ఆశయాలతో సమరశీల ఉద్యమ సంఘంగా ఎదిగింది. 1988లో ప్రభుత్వ గుర్తింపు పొందడంతోబాటు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వాన్ని పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోను, నేటి నవ్యాంధ్ర ప్రదేశ్‌లోను అగ్రగామి ఉపాధ్యాయ సంఘంగా విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై పోరు సాగిస్తున్నది.

యుటియఫ్ స్థాపించిన వెంటనే అత్యవసర పరిస్థితి ఏర్పడినా లెక్కచేయక ఉపాధ్యాయ పక్షాన నిలిచింది. రీగ్రూపింగ్ స్కేళ్ళ, పే స్కేళ్ళ పెంపుదలకు, ఎయిడెడ్ టీచర్ల డైరక్ట్ పేమెంట్ నుండి 60 సం॥ల రిటైర్మెంట్ వరకు, మున్సిపల్ టీచర్ల జీతాల ఎకౌంట్ నుండి 010 వరకు, అప్రెంటీస్ విధానం రద్దు కొరకు, బదిలీలలో కౌన్సిలింగ్ విధానం కొరకు స్వతంత్రంగాను, సమైక్యంగాను అగ్రభాగాన నిలచి పోరాడిన సమరశీల ఉపాధ్యాయ ఉద్యమ సంస్థ యుటియఫ్. అధ్యయనం-అధ్యాపనం-సామాజికస్పృహ మూల సూత్రాలుగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించింది. కరవు సమయంలో అంబలి కేంద్రాలు నడపడంలోనూ, ఇటీవల కోవిడ్ సమయంలో ఐసోలేషన్ కేంద్రాలు నడిపి ప్రజల ప్రాణాలను కాపాడడంలోనూ సామాజిక కర్తవ్యాన్ని నెరవేర్చింది. యుటియఫ్ బలపరచిన అభ్యర్థులు ఎమ్మెల్సీలుగా గెలవడమేగాక పిడిఎఫ్‌గా ఉంటూ ఉపాధ్యాయ ఉద్యమానికి అండగా నిలిచిన సంగతి విదితమే.

ఉపాధ్యాయ ఉద్యమంలో అగ్రగామి సంస్థగా ఉంటూ స్వతంత్రంగా, ఐక్య ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ హక్కుల సాధనకు కృషి చేస్తున్నది.

ఇంతటి మహోన్నత చరిత్ర కలిగిన మన సంఘం స్వర్ణోత్సవాల వేళ రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల స్థాయిల్లో స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలి. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయ ఉద్యమానికి తమ జీవితాలకు అంకితం చేసిన మన సంఘ నాయకత్వం త్యాగాలను, నేటి తరానికి తెలియజెప్పాలి. ఈ స్వర్ణోత్సవాల ప్రారంభ వేడుకలు అక్టోబర్ 1వ తేదీన విజయవాడలో నిర్వహించాలని రాష్ట్ర సంఘం నిర్ణయించింది. ఆనాటి నుండి 2024లో స్వర్ణోత్సవ మహాసభల వరకు రాష్ట్రమంతటా ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించాలి. విద్యారంగ వికాసానికి, ఉపాధ్యాయ అభ్యున్నతికి పునరంకితమవుతూ ఈ వేడుకలు జరగాలి. అక్టోబర్ 1వ తేదీన విజయవాడలో జరిగే స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలకు వేలాదిగా హాజరై మన ఉద్యమ కీర్తి పతాకాన్ని ఎగురవేద్దాం. ☯

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : N. KUMAR RAJA**

# పోస్టు మళ్ళీ పోయింది

ఎం.జోగిరాజు
సంపాదకవర్గ సభ్యులు

ఉదయం నిద్ర లేస్తూనే దినపత్రిక చూసి బావురుమన్నాడు చింతయ్య, ఏమేవ్ నా పోస్టు పోయింది అన్నాడు బిగ్గరగా భార్యతో. అదేంటండీ! నిండా మూడేళ్ళు కూడా కాలేదు బదిలీ మీద వచ్చి. అప్పుడే ఇలా ఎలా? అన్నది చింతయ్య భార్య కాంతమ్మ.

"ఏం చేస్తాం విలీనం ప్రభావం. మొన్న హెచ్.ఎమ్స్ మీటింగ్‌లో ఇలాంటిదేదో ఉంటుంది అన్నారు మా ఎం.ఇ.ఓ గారు. ఆ సర్లే అనుకున్నా. కానీ, ఇలా ముంచుకొస్తుందనుకోలేదు. సరే ఆగు మాయూనియన్ లీడర్ రాజయ్య గారికి ఫోన్ చేస్తాను. అప్లికేషన్ ఎలా పెట్టాలో అన్నీ ఆయనైతే సరిగ్గా చెప్తారు" అన్నాడు చింతయ్య.

"ఏవండీ! ఈరోజు మంగళవారం. అందునా తిధి కూడా బాలేదు. మూడేళ్ళ క్రితం కూడా కోర్టుకు సెలవులు. ఈరోజే చేరాలి అని మంచిచెడూ చూడకుండా ఇపుడున్న బడిలో చేరారు. రేపు వెళ్ళండి" అన్నది కాంతమ్మ.

"అప్లికేషన్ పెట్టుకున్నాక బందరు వెళ్ళాలా అని కూడా అడగండి మీ రాజయ్య మాస్టారిని అంది కాంతమ్మ. సరే అని రాజయ్య మాస్టారికి ఫోన్ చేసాడు.

బందరు వెళ్ళద్దు, బెజవాడ వెళ్ళద్దు మన యూనియన్ ఆఫీసులోనే అన్ని ఏర్పాటు చేసాం. నువ్వు అప్లికేషన్ పెట్టాలి. వెంటనే రా అని రాజయ్య అనేసరికి చింతయ్య పరుగు పరుగున యూనియన్ ఆఫీస్‌కి వెళ్ళాడు. ఎలాగోలా అప్లికేషన్ పెట్టాడు చింతయ్య.

రెండు రోజుల తర్వాత అందరూ వెబ్ ఆప్షన్స్ ఇవ్వాలని ఎంఇఓ గారు చెప్పారు. జిల్లాలో ఉన్న అన్ని ప్లేసులు పెట్టాలంట అంటూ ఎవరో అన్నారు. "అన్నట్టుగానే అన్ని ప్లేసులకు ఆప్షన్లు పెట్టాడు. రెండు రోజులు నిద్ర పట్టలేదు చింతయ్యకి.

"ఆర్డర్లు వచ్చేశాయి. మళ్ళీ పాస్వర్డ్ తీసుకుని రా" అన్నాడు రాజయ్య మాస్టారు. నీకు **తిక్కపాలెం** వచ్చిందోయి చింతయ్య అన్నాడు. కంప్యూటర్ చూసి. ఎగిరి గంతేశాడు చింతయ్య.

పరుగు పరుగున స్కూలుకెళ్ళి, రిలీవ్ అయ్యి బండి మీద రయ్యిమని తిక్క పాలెం చేరుకున్నాడు.

బడిలోకి ఆనందంగా నవ్వుకుంటూ వెళ్ళాడు. ఇక్కడ మీ పోస్టు లేదు అని హెచ్.ఎం. గారు చెప్పటంతో కళ్ళు బైర్లు కమ్మాయి పాపం చింతయ్యకి. ఏంచెయ్యాలో తెలీక షాక్ నుండి తేరుకుని మళ్ళీ రాజయ్య మాస్టారికి ఫోన్ చేశాడు.

"బందరు బయల్దేరు అర్జంటుగా" అన్నాడో లేదో ఆఘ మేఘాల మీద బందరులో ఉన్నాడు చింతయ్య. డిఇఓ గారు లేరు, రేపు రమ్మన్నారు అక్కడి వారు. దీనితో ప్రొద్దున్న మళ్ళీ ఆఫీసుకు వెళ్ళాడు.

తిక్కపాలెంలో పోస్టు లేదటండి అని డిఇఓతో అంటూ కన్నీళ్ళ పర్యంతమయ్యాడు. అటుచేసి, ఇటుచేసి మధ్యాహ్నానికి **తిక్కపాలెం** బదులు **తలతిక్కపాలెం**లో పోస్టు ఉందని ఆర్డరు చేతిలో పెట్టారు డిఇఓగారు. ఈ సారైనా అక్కడ పోస్టు ఉందోలేదో అనుకుంటూ తలతిక్కపాలెం వెళ్ళాడు చింతయ్య. వెళ్ళగానే రమ్మని లోపలికి పిలిచాడు అక్కడ హెడ్ మాస్టారు. ఆర్డర్ కాపీతో బాటు జాయినింగ్ రిపోర్టు ఇచ్చాడు చింతయ్య. హెడ్ మాస్టార్‌గారు స్కూల్‌లో జాయిన్ చేసుకోవడంతో "హమ్మయ్య" అనుకున్నాడు చింతయ్య.

రెండో రోజు దూరమో, భారమో ఏదో ఒకటి వచ్చిందిలే అని మనసుకి సర్దిచెప్పుకుని క్యారేజ్ తీసుకొని బయలుదేరాడు చింతయ్య తలతిక్కపాలేనికి.

బడికి చేరుకొని పిల్లలతో ప్రార్థన చేయించి హాజరు పట్టీ తీసుకుని తరగతి గదిలోకి వెళ్లాడు. పిల్లలకు పాటం చెబుదామనుకునేలోపు ఆఫీసు నుండి సి.ఆర్.పి. వచ్చి హెడ్ మాస్టర్ గారికి ఒక కాగితం ఇచ్చాడు. నిన్ను వర్క్ అడ్జస్ట్‌మెంట్‌లో **శంకరగిరికి** పంపించమని అధికారులు ఆర్డర్ ఇచ్చారు అని హెచ్.ఎం.గారు చెప్పగానే చింతయ్య బుర్ర గిర్రున తిరిగి డీలా పడ్డాడు.

పెద్దగా నిట్టూరుస్తూ "శంకరగిరి మాన్యాలు అంటే ఇవే... నాకింతే ప్రాప్తం... నాకిదే ప్రాప్తం... నాకు... నాకు..." అంటూ గట్టిగా అరుస్తుండడంతో కాంతమ్మ వచ్చి ఏమైందండి అంటూ నిద్రలేపే సరికి చటుక్కున కళ్ళు తెరిచాడు చింతయ్య. భయంకరమైన పీడకల వచ్చిందిలే కాంతం అంటూ నీరసంగా పలికాడు చింతయ్య.

---

## .... నేనెవర్ని ....

- ఎం.కళాధర్, గుంటూరు జిల్లా

**ఏ రోజు కారోజు**
**అదే పరుగు పందెం**
**నీ మొఖం నీది కాదని**
**యాప్ పదే పదే ధిక్కారం**
**ఆన్ లైన్ ఆఫ్ లైన్**
**లైనుల్లో పిల్లల హాజరు**
**గ్యాస్ అయిపోయిందని**
**ఆయా తీపి కబురు**
**ఎదురుగా గోడ గడియారం**
**ముసి ముసి నవ్వు.**
**ప్లాను లేని లెసన్ ప్లాను**
**వర్క్ బుక్ వర్క్ లో**
**చిక్కుల చిక్కులో చిక్కి**
**జావ గారి**
**నేను బడిలోనే ఉన్నాను**
**పాపం నాలో**
**ఉపాధ్యాయుడు లేడు.**
**దస్తావేజులు రాసే**
**గుమస్తా ఉన్నాడు.**
**అనుమానం వచ్చి**
**సాయంత్రం ఇంటికెళ్ళి**
**సర్టిఫికెట్స్ చూసుకున్నాను.**
**నాకు తెలియకుండానే**
**రెండు కన్నీటి బొట్లు**
**సర్టిఫికెట్స్ మీద పడి**
**అశువులు బాసాయి**

## ఆచంద్రార్కం భారతదేశాన్ని చరిత్రలో సమున్నతంగా నిలిపిన

# చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం




ప్రొ॥ ఎ. రామచంద్రయ్య

చంద్రయాన్-1 ప్రయోగం ద్వారా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (Indian Space Research Organisation - ISRO) చంద్రోపరితలంపై పరిశోధనలు చేపట్టింది. 22 అక్టోబరు, 2008 లో ప్రయోగించిన PSLV C11 రాకెట్టు 14, నవంబరు 2008 తేదీన చంద్రుడి మీదకు చంద్రతాడనశోధిని (Moon Impact Probe-MIP)ని దింపింది. అక్కడ దిగిన చోటును జవహర్ బిందువు (Jawahar point) అని పిలుస్తారు. భారతదేశంలో శాస్త్ర సాంకేతికాభివృద్ధికి గట్టి పునాదులు వేయడమే కాకుండా శాస్త్రీయ దృక్పథానికి పెద్దపీట వేసిన జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆ స్థానానికి జవహర్ స్థలం అని పేరు పెట్టడం సముచితమే! చంద్రయాన్-1 ప్రయోగలక్ష్యం షుమారు 2 సంవత్సరాల పాటు చంద్రుని దక్షిణ ధృవంపై వివిధ రకాల పరిశోధనలే అయినా అది కేవలం ఒక సంవత్సరం మాత్రమే పనిచేసి మనతో సంకేత సంబంధాల్ని పోగొట్టుకుంది. అయినా ఆ సంవత్సరంలోపు కాలంలోనే చంద్రుడి మీదున్న షాకెల్‌టన్ బిలం (Shackleton Crater)లో నీటి అవశేషాలున్నట్లు ఆవిష్కరించింది. ఏ మాత్రం వాతావరణం లేదని అంతరవరకు భావించిన చంద్రోపరితలంపై ఎక్కడో ఒక చోట, ఎంతో కొంత మేరకు నీటి ఆనవాళ్లు కనుగొన్న మొదటిదేశంగా భారతదేశపు ఖ్యాతి అంతర్జాతీయంగా సువర్ణాక్షరాలతో లిఖించబడింది. నోబెల్‌బహుమతి పొందే స్థాయి శాస్త్రవేత్తలకు మాత్రమే ప్రచురణలు యిచ్చే నేచర్ (nature), సైన్సు (science) పరిశోధనా పత్రికలు ఈ ఆవిష్కరణను ధృవీకరించాయి.

తటాలున పడవేసిన చోటనే కాకుండా కొంత మేరకు తిరుగాడుతూ పరిశోధనలు చేసేలా చంద్రయాన్-2 ప్రయోగానికి ISRO సిద్ధమయింది. నీటి ఉనికితో పాటు ఆ నీటిలో ఏవైనా జీవకణాలున్నాయా, ఏవేని ఉపయుక్తమైన ముఖ్యంగా హీలియం లాంటి పదార్థాలు ఆ నీటిలోగానీ, స్వతంత్రంగా గాని లభ్యం అవుతూ, ఏయే ఖనిజాలు చంద్రుని మీద ఉన్నాయి వంటి అనేక లక్ష్యాలతో చంద్రయాన్-2 ప్రయోగం సిద్ధమయింది.

**చంద్రయాన్-2లో 3 దశలు ఉన్నాయి.**

1. రాకెట్టు ద్వారా చంద్రుడి వరకు నిర్దిష్ట పథంలో చంద్రుడి కక్ష్య (Orbit)లోకి ఆర్బిటర్‌ను పంపడం.
2. ఆర్బిటర్ చంద్రుని కక్ష్యలో తిరుగుతూ నిర్దిష్ట ఎత్తుకు దిగిన తర్వాత సునాయాస అవనతం (Soft Landing) పద్ధతిలో తనతోపాటు ఉన్న విక్రం లాండర్‌ను చంద్రుని ఉపరితలం మీదకు జాగ్రత్తగా దింపటం.
3. విక్రం లాండర్ చంద్రోపరితలంపై దిగాక అందులోంచి చంద్రోపరితలంపై తిరుగాడుతూ వివిధ పరికరాల సాయంతో పరిశోధనలు చేసే ప్రజ్ఞాన్ రోవర్‌ను నడపడం.

22 జులై, 2019 నాడు LVM3.M2 (Launch Vehicle Mark 3. Moon Mission 2) రాకెట్టులో మొదటిమెట్టు విజయవంతంగా ప్రారంభమయ్యాక 20, ఆగష్టు 2019 నాటికి ఆర్బిటర్ చంద్రుడి కక్ష్యలోకి చేరింది. ఆ విధంగా రెండవ దశ కూడా విజయవంతమయ్యింది. విక్రం లాండర్‌ను 6, సెప్టెంబరు 2019 సునాయాస అవనతం పద్ధతిలో దింపే క్రమంలో కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా మెల్లమెల్లగా చంద్రోపరితలంపైకి దిగవలసిన విక్రంలాండర్ ఒక్క ఉదుటున తటాలున పడింది. దీన్నే క్రాష్ లాండింగ్ అయ్యిందంటారు. అలా ఎక్కువ ఎత్తు నుంచి ఒక్క ఉదుటున పడడం వల్ల విక్రం లాండర్, దానితో పాటు అందులో ఉన్న ప్రజ్ఞాన్‌రోవర్‌లు ధ్వంసమయ్యాయి. ISROతో సంకేతాలు అంతరించాయి. ఆ విధంగా మూడవ దశ వైఫల్యంతో చంద్రయాన్-2 కేవలం పాక్షిక విజయాన్నే పొంది నట్లయింది. కీలకమైన సాఫ్ట్‌ల్యాండింగ్ వైఫల్యమే మొత్తం ప్రయోగంలో కీలకం కాబట్టి ఆశించిన ప్రయోజనాన్ని చంద్రయాన్-2 అందించలేకపోయింది.

అయినా పట్టువదలని విక్రమార్కుడిలాగా విక్రమ్ సారాభాయి పునాది వేసిన ISRO మరింత పట్టుదలతో మరిన్ని జాగ్రత్తలతో చంద్రయాన్-3 ప్రయోగానికి సిద్ధమయ్యింది. చంద్రయాన్-2 లక్ష్యాలతో పాటు అదనంగా చంద్రోపరితలంపై ఉష్ణోగ్రతలను, చంద్రుడి నేలపొరల్లో భూకంపాల (చంద్ర కంపాలు)కు సంబంధించిన విశేషాల్ని పరిశోధించడం కూడా ఇందులో భాగం. 14, జూలై 2023 నాడు (LVM3-M4 (Launch Vehicle Mark 3. Moon Mission -3) పేరుతో రాకెట్టు ప్రయోగం విజయవంతం అయింది. ఇందులో కూడా చంద్రయాన్-2లో లాగానే మూడు ప్రధాన దశలు ఉన్నాయి.

1. రాకెట్టు ప్రయోగం ద్వారా ఆర్బిటర్ బదులు విక్రమ్‌లాండర్‌ను చంకనెత్తుకొని ఉన్న ప్రొపల్లన్ మాడ్యూల్‌ను చంద్రుని కక్ష్యలోకి పంపడం.
2. చంద్రుని కక్ష్యలో నిర్దిష్ట ఎత్తుకు చేరాక ప్రొపల్షన్ మాడ్యూలు నుంచి విక్రమ్‌లాండర్‌ను సునాయాస అవనతం (Soft Landing) ప్రక్రియలో చంద్రుని ఉపరితలం మీదకు దించడం.
3. విక్రం లాండర్ చంద్రుని ఉపరి తలం మీదకు దిగాక అందులోంచి ప్రజ్ఞాన్ రోవర్ బయటికి వచ్చి నేలమీద తిరుగాడుతూ నిర్దిష్ట పరీక్షలను నిర్వహించడం.

చంద్రయాన్-2లో సంభవించిన వైఫల్యం సాఫ్ట్‌లాండింగ్ జరక్కపోవడమే! ఆ ప్రక్రియ ISRO వారి భూకేంద్రం (బెంగళూరు) నుంచి కాకుండా విక్రం లాండర్ తనలోని కంప్యూటర్ ప్రోగ్రామ్

ద్వారా స్వయం నిర్ణాయకంగా దిగాలి. ఇందుకు షుమారు 17 నిమిషాలు పడుతుంది. ఈ కాలవ్యవధినే '17 Minute Terror' అన్నారు. చంద్రయాన్-3 ప్రయోగంలో కీలకమైన ఈ దశ విజయవంతమయ్యింది. ఈ వ్యవహారం మొత్తాన్ని దక్షిణాఫ్రికాలో జోహన్నెస్‌బర్గ్ నగరంలో G-20 శిఖరాగ్ర సమావేశంలో ఉన్న భారతప్రధాని తిలకించారు. విక్రమ్‌లాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ విజయవంతం అయ్యాక ఆయన ISRO సిబ్బందిని అభినందించారు.

ఆ తర్వాత కొన్ని గంటల వ్యవధిలో విక్రం ల్యాండర్ నుంచి ప్రజ్ఞాన్ రోవర్ తలుపు తెరుచుకొని పార్కులోని జారుడుబండ మీంచి పిల్లలు జారినట్టుగా తన 6 చక్రాలతో చంద్రుడి మీదకు దిగింది. పరిశోధనలు విజయవంతంగా చేస్తూ ఉంది. ఈ రచనా సమయానికి 7 రోజుల పరిశోధనలు పూర్తయ్యాయి. ఇంకా 7 రోజుల పాటు తన విధుల్ని కొనసాగిస్తుంది. విక్రం లాండర్‌ను, దాని గర్భంలో ప్రజ్ఞాన్ రోవర్‌ను చంద్రుడి కక్ష్యలోకి తీసుకెళ్లిన ప్రొపల్షన్ మాడ్యూల్ కూడా దూరం నుంచే కొన్ని ప్రయోగాలు చేస్తుంది. SHAPE (Spectro-polarimetry of Habitable Planet Earth) అనే పరికరం సాయంతో భూమి ఉపరితలాన్ని దూరం నుంచే పరిశీలిస్తుంది. విక్రం లాండర్ తన నుంచి గర్భిణీ స్త్రీ బిడ్డను ప్రసవించినట్టు ప్రజ్ఞాన్ రోవర్‌ను విడుదల చేశాక విక్రం ల్యాండర్ కూడా 4 రకాల పరికరాల సాయంతో సరాసరి ఉన్న చోటు నుంచే పరిశోధనలు చేస్తుంది. అందులో ప్రధానంగా RAMBHA (Radio Anatomy of Moon Bound Hypersensitive - ionosphere and Atmosphere) ద్వారా చంద్రుని నేలను పరిశీలించడం, లాంగ్ ముయర్ ప్రోబ్ (LP) ద్వారా చంద్రుని ధూళిలోని రసాయనిక మూలకాల్ని గుర్తించడం, ChaSTE (Chandra's Surface Thermo physical Experiment) ద్వారా చంద్రోపరితలం మీద ఉష్ణోగ్రతల మార్పుల్ని పరీక్షించడం, ILSA (Instrument for Lunar Seismic Activity) అనే పరికరం ద్వారా చంద్రుని పొరల్లో కంపనాలను, భూకంపాల్లాంటి కదలికలను అంచనావేయడం ప్రధానం. అలాగే ప్రజ్ఞాన్ రోవర్‌లో అమరి ఉన్న APXS (Alpha Particle X-Ray Spectrometer) సాయంతో ఖనిజ లవణాల్ని, లోహ మూలకాల అవకాశాల్ని ఆరా తీయడం LIBS (Laser Induced Breakdown Spectroscopy) ద్వారా పదార్థాల గుణాత్మక పరిమాణాత్మక రసాయనిక విశ్లేషణ కూడా చంద్రయాన్-3 లో అంతర్భాగం.

**కొన్ని హర్షణీయ విజయోత్సవ ముఖ్యాంశాలు**

1. చంద్రుడి మీద సాఫ్ట్‌ల్యాండింగ్ పద్ధతిలో ఒక వాహనాన్ని లేదా పరికరాన్ని దింపిన దేశాల్లో భారతదేశం 4వది కావడం (అంతకు ముందు సోవియట్ రష్యా, అమెరికా, చైనా) విశేషం.
2. చంద్రుడి దక్షిణ ధృవం మీద చంద్రుడి అత్యల్ప ఉష్ణోగ్రత ఉంటుంది. ఆ స్థావరానికి ఏదేని పరికరాన్ని లేదా వాహనాన్ని పంపిన తొలిదేశం భారతదేశం కావడం మనందరికీ గర్వకారణం.
3. విక్రంలాండర్ కోడిపెట్టలాగా ప్రజ్ఞాన్ రోవర్ కోడిపిల్లలాగా షుమారు 500 మీటర్ల వ్యాసార్థంగా ప్రజ్ఞాన్ రోవర్ నేల ఎత్తుపల్లాల్ని గుర్తిస్తూ స్వతంత్రంగా చలిస్తూ వివిధ పరిశోధనలు చేయడం అంతిమ విజయం.
4. నీటి ఆనవాళ్లను మరోసారి ఋజువు చేయడంతో పాటు ఆ ప్రాంతంలో గంధకం, నీటిలో కరిగిన ఆక్సిజన్, నేలపై ఉన్న బొరియలు తదితర విశేషాల్ని ప్రజ్ఞాన్ రోవరు పరీక్షించడం సంతోషకరం.
5. సూర్యరశ్మి దొరికే చంద్రదినం (మన 14 రోజులు) వ్యవధిలో మాత్రమే పరిశోధనలు చేయాలి. ఆ తర్వాత మన 14 రోజుల కాలం మేర అక్కడ చిమ్మచీకటి ఉంటుంది. ఆ సమయంలో ఉష్ణోగ్రత పడిపోతుంది. కాబట్టి విక్రమ్‌లాండర్, ప్రజ్ఞాన్‌రోవర్లు తమ క్రియాశీలతను కోల్పోయే ప్రమాదం ఊహించిందే!

పైన పేర్కొన్న విజయాలు, ప్రయోగాలు భారతదేశానికి అంతర్జాతీయ ఖ్యాతిని యిస్తున్నాయి. పైగా కేవలం 610 కోట్ల వ్యయంలోనే ఈ ఘనత సాధించాము. భారతదేశ పౌరులుగా మనందరికి ఈ విజయం గర్వకారణం. ISRO శాస్త్రవేత్తల కృషి అభినందనీయం.

అయితే అభిలషణీయం కాని కొన్ని విశేషాలు యిందులో ఉండడం గమనార్హం.

1. ఇంతగొప్ప ISRO సంస్థ అధిపతి మొత్తం విజయాన్ని శాస్త్ర సాంకేతిక రంగాలకే ఆపాదించకుండా ఎంతో కొంత మేరకు చాందసత్వ భావాలతో అశాస్త్రీయపుటంశాలకు జోడించడం.
2. భారతప్రధానిగా ISRO శాస్త్రవేత్తల్ని అభినందించేందుకు ముందనుకున్న షెడ్యూలు ప్రకారం కాకుండా ప్రత్యేకంగా బెంగళూరుకు వచ్చారు. ఇది మంచిదే! ఆ సందర్భంగా ఆయన విక్రమ్‌ల్యాండర్ దిగిన చోటును 'శివశక్తి' అని నామకరణం చేయడం ద్వారా అనేక మతాలకు చెందిన శాస్త్రవేత్తల సమిష్టి కృషికి చెందిన చంద్రయాన్-3 విజయాన్ని మెజారిటీ మత సంబంధపుటంశంగా గుర్తించడం.
3. చంద్రయాన్-3 ప్రయోగం విజయం ప్రజలందరిదీ కాగా, ISRO రూపకల్పన నిన్నమొన్నటిది అయినట్లు అది ఆర్యభట్ట నుంచి నేటివరకు సాధించిన వివిధ విజయవంతమైన ప్రయోగాల్ని కనుమరుగు చేస్తూ చంద్రయాన్-3 ప్రయోగ విజయాన్ని ప్రస్తుత ప్రభుత్వ విజయంగానే సామాజిక మాధ్యమాల్లో రాజకీయ ప్రయోజనాల వైపు మళ్ళించడం.

ఏది ఏమైనా చంద్రయాన్-3 విజయం శాస్త్ర సాంకేతిక రంగాల విజయం. ఇది భారతదేశ ప్రజలందరి సమిష్టి విజయం. ఇస్రో శాస్త్రవేత్తల సమిష్టి కృషికి, శ్రమకు యిది దర్పణం. పరాజయా లెదురయినా వాటినే సోపానాలుగా విజయం వైపు పయనించేందుకు చంద్రయాన్-2 నుండి చంద్రయాన్-3 వైపు జరిగిన ప్రయాణం స్ఫూర్తిదాయకం.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

**"ఐక్యఉపాధ్యాయ"** కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **- సంపాదకవర్గం**




## భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశం చేసిన

# రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు

యుటియఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు ఆగష్టు 27,28 తేదీలలో ఒంగోలులోని ఎన్‌టిఆర్ కళాపరిషత్ ఆడిటోరియం లో విజయవంతంగా జరిగాయి. తొలిరోజు పతాకావి ష్కరణలతో సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఎన్.అరుణకుమారి, యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.

అనంతరం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ప్రారంభం అయింది. పూర్వ పిడిఎఫ్ ఎమ్మెల్సీ వి.బాల సుబ్రహ్మణ్యం ప్రారంభ సందేశం ఇస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యమానికి ఒక ప్రత్యేక చరిత్ర ఉందన్నారు. ఈ చరిత్రను గ్రంధస్తం చేయాలన్నారు. నేటి పాలకులు, భారతదేశ చరిత్రను మారుస్తున్నా రన్నారు. పాఠ్య పుస్తకాల్లో సిలబస్ మార్పు పేరుతో పలు చారిత్రక అంశాలు తొలగిస్తూ, నూతన పేర్లతో చరిత్రను జోడిస్తున్నారన్నారు. మాతృభాషలో బోధన లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మారిందన్నారు. ప్రత్యామ్నాయ విద్యా విధానం గురించి ప్రతి ఒక్కరు చర్చించాలని అన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ 49ఏళ్ళ యుటియఫ్ ఉద్యమ చరిత్రలో అనేక ఉద్వేగ పూరితమైన ఘట్టాలు ఉన్నాయన్నారు. సంఘ నాయకుల త్యాగాలు, ఉత్తేజభరితమైన సదస్సులు, ప్రదర్శనలు, గోష్టులు, సంపాదకీయాలు కన్పిస్తున్నాయ న్నారు. యుటియఫ్ భావజాలాన్ని అందరికి చేరేలా వ్యాప్తి చేయాలని, నేటి నాయకత్వం ఆ బాధ్యత తీసుకోవాలన్నారు.

అనంతరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్. ఎస్.ప్రసాద్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ నూతన విద్యావిధానం పేరుతో రాష్ట్రంలో 3 సం॥లుగా విద్యారంగ సంస్కరణలు అమలు జరుగుతున్నాయన్నారు. ప్రాథమిక తరగతుల విలీనం వలన ప్రాథమిక పాఠశాలల మనుగడ ప్రమాదంలో పడిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంలో మాత్రమే బోధన జరపాలనే అనుచిత నిర్ణయం వలన పేద బడుగు విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం వుందన్నారు.

అనంతరం సంఘ ఆర్థిక నివేదిక రాష్ట్ర కోశాధికారి బి.గోపీ మూర్తి ప్రవేశ పెట్టారు. ఐక్యఉపాధ్యాయ పత్రిక నివేదికను ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు యన్.కుమార్ రాజా ప్రవేశ పెట్టారు.

కౌన్సిల్ ప్రారంభ సభ సమావేశంలో ఎస్ఎస్‌సి టెస్ట్ పేపర్స్ రచయితల అభినందన సభ జరిగింది. ఈ సభను ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు నిర్వహించారు.

అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా హాజరయిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జిల్లాలవారీగా, అంశాలవారీగా చర్చలు జరిపి నివేదికలతో పాటు రాష్ట్ర, జిల్లాల ఉద్యమాన్ని సమీక్షించారు.

**బహిరంగ సభ**

పాత పెన్షన్ పునరుద్దరించాలని, ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని తగ్గించాలని నినదిస్తూ ఎన్‌టిఆర్ కళాపరిషత్ ఆడిటోరియం నుండి సంతపేటలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ వరకు యుటియఫ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.




ర్యాలీలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులతో పాటు జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస రావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

ఈ సందర్భంగా పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను మానసి కంగా వేధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న పాఠశాల ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్‌ను ఆ బాధ్యతల నుండి తప్పించాలని రాష్ట్ర కౌన్సిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానించింది. జిఓ 117ను రద్దు

చేయాలని, పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని సమావేశం డిమాండ్ చేసింది. బహిరంగ సభలో పాల్గొన్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కె.ఎస్. లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావులు, షేక్ సాబ్జీ, సీనియర్ నాయకులు పి.బాబురెడ్డి, ఎం.వెంకటేశ్వరరెడ్డి ఈ తీర్మానాలను బలపరిచారు. ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటాలకు సంపూర్ణ మద్ధతు పలికారు. పాఠశాల ముఖ్యకార్యదర్శి బాధ్యతల నుండి ప్రవీణ్ ప్రకాష్‌ను తప్పించాలని డిమాండ్ చేసారు.



ఈ సమావేశాలలో ప్రస్తుత విద్యారంగ పరిస్థితులు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ తదితర విషయాలపై ఈ క్రింది అంశాలు చర్చించడం జరిగింది.

1. ప్రభుత్వం ఏటా 15వేల కోట్ల రూపాయలు విద్యా రంగంపై ఖర్చు చేస్తున్నట్లు, సుమారు 22వేల కోట్ల రూపాయలతో నాడు-నేడు పేరిట అన్ని పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. అయినా గత 3 సం॥లలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య 10లక్షలు వరకు తగ్గింది. ఇదే సమయంలో ప్రైవేట్ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నది. దీనికి ప్రభుత్వం ఉపాధ్యాయులనే దోషులుగా చూపుతుంది. ప్రభుత్వ పాఠశాలలు తిరిగి విద్యార్థుల తో కళకళలాడాలంటే ఏమి చేయాలి?
2. తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రభుత్వం ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టింది. విద్యార్థులను తెలుగు మీడియంకు దూరం చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో 4 సం॥లుగా ఇంగ్లీషు మీడియం నడుస్తున్నా విద్యార్థులు ఎందుకు ఇంగ్లీషులో ప్రావీణ్యత సంపాదించలేక పోతున్నారు.? అందుకు ఆటంకాలు ఏమిటి?
3. ఉపాధ్యాయులపై యాప్స్ నిర్వహణ వంటి బోధనేతర పనుల భారం ఎక్కువైంది. ఈ బోధనేతర భారం ఎలా తగ్గించాలి? ప్రత్యామ్నాయం ఏమిటి?
4. 3వ తరగతి నుండి స్కూల్ అసిస్టెంట్లతో విద్యాబోధన చేయించా లన్నది ప్రభుత్వ నిర్ణయం. ఆ మేరకు 3,4,5 తరగతులు హైస్కూల్ విలీనం చేసి 6 రకాల పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాఠశాల వ్యవస్థలో గందరగోళ స్థితి నెలకొంది. పాఠశాలలు క్రమేపీ విచ్ఛినమవుతున్నాయి. దీనిని నివారించాలంటే రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పాఠశాల వ్యవస్థ ఎలా వుండాలి.?
5. ప్రభుత్వ తీరుపట్ల ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో వున్నారనేది వాస్తవం. మరొకవైపు తల్లిదండ్రుల్లో ప్రభుత్వ బడుల పట్ల పెద్ద ఆసక్తిలేదు. ప్రైవేట్ పాఠశాలలపై మోజు వుంది. ఇవే పరిస్థితులు కొనసాగితే రానున్న 4,5 సం॥ల్లో ప్రభుత్వ విద్యారంగం కుప్పకూలుతుంది. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేందుకు ఏమి చేయాలి?
6. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం నష్టదాయకమని, పాత పెన్షన్ విధానమే ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మేలు చేస్తోందని అందరి అభిప్రాయం. కాని, ప్రభుత్వం గ్యారంటీ పెన్షన్ విధానం ప్రవేశ పెడుతున్నది. పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకై ఏ విధమైన పోరాటాన్ని కొనసాగించాలి?

తదితర అంశాలపై రాష్ట్ర కౌన్సిల్ చర్చించింది. భవిష్యత్ కర్తవ్యాలపై పలు తీర్మానాలు ఆమోదించింది.

**తీర్మానాలు:**

1. పాత పెన్షన్ పునరుద్ధరించాలని వివిధ సంఘాలు ఇచ్చిన పోరా టాలకు యుటియఫ్ సంపూర్ణ మద్ధతు తెలియజేస్తున్నాం.
2. ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించాలి.
3. దేశంలో మత సామరస్యాన్ని కాపాడాలి.
4. ఉపాధ్యాయుల అందరికీ పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలి.
5. 8వ తరగతి వరకు మాతృభాషలోనే విద్యావిధానం ఉండాలి. ప్రథమ భాషగా సంస్కృతాన్ని ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించాలి.
6. మున్సిపల్ ఉపాధ్యాయుల అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలి.
7. గిరిజన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి.
8. కె.జి.బి.వి.లో పనిచేస్తున్న తెలుగు, ఇంగ్లీషు అధ్యాపకుల, ఉపా ధ్యాయులందరికీ తిరిగి ఉద్యోగాలు కల్పించాలి. గెస్ట్ అధ్యాపకు లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి.
9. మోడల్ స్కూళ్ళలో జరుగుతున్న ప్రమోషన్స్ పారదర్శకంగా నిర్వహించాలి.
10. సిఆర్‌పిలు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, అకడమిక ఇన్‌స్పెక్టర్లను రెగ్యులర్ చేయాలి.

రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులతోపాటు రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్, ఎ.నాగకుసుమకుమారి, కోశాధికారి బి.గోపీమూర్తి, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజా, ఎస్.పి. మనోహర్ కుమార్, ఎస్.ఎస్.నాయుడు, కె.ఏ.ఉమామహేశ్వరరావు, రెడ్డి మోహనరావు, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్ రాజా, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, రాష్ట్ర కౌన్సిలర్స్ పాల్గొన్నారు. ☯


**ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు**

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |

## తెలుగు భాషా దినోత్సవం సాక్షిగా

# మాతృభాషకు మరణ శాసనం

**వి.బాలసుబ్రహ్మణ్యం**
మాజీ ఎమ్మెల్సీ

తెలుగు భాషా దినోత్సవం నాడు, గిడుగు రామ్మూర్తి గారి జయంతి సాక్షిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యలో తెలుగుని ప్రథమ భాషా స్థానం నుంచి తప్పించి సంస్కృతానికి పట్టం కట్టేందుకు పూనుకుంది. ఈ నిర్ణయానికి రావడానికి ప్రభుత్వం ఎవరితో సంప్రదించిందో, ఏ అధ్యయనం చేసిందో, ఏ అనుభవాల్ని ఆధారంగా చేసుకుందో మనకైతే తెలియదు.

ఇంతకీ విద్యాశాఖ చేస్తున్నది, చెప్తున్నది ఏమిటి?. ప్రస్తుతం మొదటి భాషగా తెలుగు (మాతృభాష). రెండవ భాషగా హిందీ (జాతీయ భాష). మూడో భాషగా ఆంగ్లం (అంతర్జాతీయ భాష) మన పాఠశాలలలో బోధిస్తున్న విషయం మనందరికీ తెలుసు. ప్రైవేటు స్కూళ్లలో, కొన్ని ఎయిడెడ్ పాఠశాలలో కాంపోజిట్ కోర్సు పేరుతో తెలుగు సంస్కృతం కలగాపులగం చేసి మొదటి భాషగా బోధించడమూ వుంది. ఈ విధానం త్రిభాషా సూత్రానికి కూడా అనుకూలంగా వుంది.

ఇప్పుడు విద్యాశాఖ వారికి ఈ కాంపోజిట్ కోర్సులో సంస్కృత అభ్యసనం పేర జరుగుతున్నదంతా నిరర్థకమని, పేరుకు సంస్కృతం నేర్చుకుంటున్నా పరీక్ష తెలుగులోనే రాసి అంతా మసిబూసి మారేడుకాయ చేస్తున్నారని, అక్షరం ముక్క రాకుండా 30కి 30 మార్కులు కొట్టేస్తున్నారని జ్ఞానోదయం అయింది. దీంతో కాంపోజిట్ కోర్సును రద్దు చేసింది. ఈ నిర్ణయం చేసేటప్పుడు కూడా విద్యాశాఖ లోతుల్లోకి వెళ్ళలేదు. కాంపోజిట్ కోర్సులో సంస్కృతం స్థానం ఏమిటి? దాని లక్ష్యం ఏమిటి? అనేవి శాస్త్రీయంగా బేరీజు వెయ్య లేదు. ఇలాంటి కోర్సులు (సబ్జెక్టులు) దేశమంతా ఉన్నాయని, సంస్కృతాన్ని లేదా మరో ప్రత్యేక భాషను పరిచయం చేయడానికి పరిమితమై వీటిని ప్రవేశపెట్టారని విద్యాశాఖకు తెలియదంటే అంగీకరించడం కష్టం. ఈ కాంపోజిట్ కోర్సులో తెలుగు (మాతృభాష) బలహీనపడి పిల్లలు రెండిటికి చెడ్డ రేవళ్లుగా మారుతున్నారనేది మరో సత్యం. ఈ దృష్టితో కాంపోజిట్ పేపర్ నుంచి సంస్కృతాన్ని తొలగించి వుంటే అది వేరే విషయం.

ఇప్పుడు కొత్త ఫార్ములా ప్రకారం సంస్కృతం మొదటి భాష అవుతుంది. తెలుగు (మాతృభాష) స్థానాన్ని అది ఆక్రమిస్తుంది. ఇక రెండో భాషగా మారి తెలుగు హిందీ స్థానంలోకి చేరుతుంది. మూడో భాషగా ఆంగ్లం యథాతథంగా ఉంటుంది. ఈ విధానం ఐచ్ఛికం. దీన్ని కోరుకునేవారు హిందీ చదవనక్కర్లేదు.



గిడుగు రామమ్మూర్తి

దీనివల్ల సంస్కృతం నేర్చుకునే పిల్లలు దాన్ని బాగా జీర్ణించుకుంటారనీ, పరీక్షల్లో సమాధానాలు సంస్కృతంలోనే రాయాల్సి వుంటుంది గనుక తూతూ మంత్రపు బోధనాభ్యసనాలు ఉండవనీ విద్యాశాఖ భావిస్తోంది. ఇలా సంస్కృతాన్ని పగడ్బందీగా నేర్పడానికి తెలుగును ప్రస్తుత హిందీ స్థాయికి తేవాలని నిర్ణయించింది. ప్రస్తుతం హిందీకి ఎన్ని పీరియడ్లు వారానికి ఉన్నాయి? ఎన్ని మార్కులకి పిల్లల్ని ఉత్తీర్ణులను చేస్తున్నారు? పాఠశాల విద్య దాటాక హిందీని కొనసాగించే వీలు లేనందువల్ల ఏం జరుగుతోంది? ఇవన్నీ మన హిందీ స్థాయిని చెప్పకనే చెబుతున్నాయి. ఇప్పుడు తెలుగుకు ఈ దశ ప్రాప్తించనుంది.

ఈ కొత్త భాషా విధానంలో సంస్కృతం మొదటి భాషగా ఎంచుకున్న వారికి హిందీ వుండదు! ఒక రకంగా ఇది తెలుగుకు హిందీకి; సంస్కృతానికి హిందీకి మధ్య పోటీ పెట్టడం అన్నమాట. జాతీయ భాషను తల్లిదండ్రులు వదులుకోలేరు. కేంద్రమూ దీన్ని వ్యతిరేకిస్తుంది. ఇక ఏం చేయాలి? తెలుగుకు పూర్తిగా మంగళం పాడడంగా ఇది పరిణమించవచ్చు. ఒక రకంగా ఇది వాడుకలో లేని సంస్కృతం కోసం సజీవ భాషలైన మాతృభాషనూ, జాతీయ భాషనూ గంగలో కలపడం అన్న మాట.

వాస్తవానికిది త్రిభాషా సూత్రానికి కూడా విరుద్ధం. హిందీ, మాతృభాష లేని త్రిభాషా సూత్రం నిలబడేది కాదు. ఈ చిన్న విషయం విద్యా శాఖకు తెలియదనుకుందామా?

జాతీయ విద్యా విధానానికి కూడా ఇది వ్యతిరేకం. ప్రాంతీయ భాషలకు (మాతృభాషలకు) ఎన్ఇపి పెద్దపీట వేస్తోంది. వీటిని ఇంటర్మీడియట్ తర్వాత కూడా కొనసాగించాలంటోంది. సంస్కృతాన్ని 'పరిచయం' చేసుకోవలసిన భాషగా మాత్రమే

చెబుతోంది. కాకుంటే పిల్లలు అతి చిన్న వయస్సులో ఎన్ని భాషలైనా నేర్చుకోగలరనీ, సంస్కృతాన్ని కూడా నేర్పవచ్చని సన్నాయి నొక్కులు నొక్కుతోంది తప్ప ప్రథమ భాషగా మాతృభాష స్థానంలో సంస్కృతం వుండాలని ఎక్కడ జాతీయ విద్యా విధానం చెప్పడం లేదు. ఇది కూడా మన విద్యాశాఖకేమీ తెలియదను కోలేము.

ఇంతకూ ఇంత విచిత్ర నిర్ణయాన్ని ప్రభుత్వం ఎందుకు తీసుకున్నట్టు అనే ప్రశ్న మన ముందుకొస్తుంది. సంస్కృత ఉపాధ్యాయులు కొందరు డిమాండ్ చేశారని దీనివల్ల ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని చెబుతున్నారు.

మరి హిందీని లేకుండా చేస్తే హిందీ పండితులు వీధికి ఎక్కరా? అప్పుడేం చేస్తారు? చివరకు నోరులేని వారు తెలుగు పండితులేనా? నిజానికి సంస్కృత పండితులు ఆరు నెలల్లో తెలుగు పండితులుగా మారవచ్చు. వీరంతా తెలుగు బాగా చదువుకున్న వారే! అందువల్ల ఈ సమాధానంలో ఏ పసా లేదు.

ఇక ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు ఈ పైరవీ చేశారనేది తెలుస్తున్న సమాచారం! దీన్ని మాత్రం ముమ్మాటికీ నమ్మొచ్చు. ఇప్పటికే ఇంటర్మీడియట్ స్థాయిలో సంస్కృతాన్ని నెత్తికెక్కించుకుని, మార్కుల భాషగా దాన్ని మార్చి, తెలుగుకు సమాధి గట్టిన వారు కార్పొరేట్ యజమానులు! కాంపోజిట్ కోర్సు పేర సంస్కృతంలో నూటికి నూరు శాతం మార్కుల జాతర జరిపిస్తున్న ఈ విద్యా బేహారులు ఇప్పుడు ఏకంగా ఆరవ తరగతి నుంచే సంస్కృతాన్ని రుద్దాలనుకోవడంలో ఆశ్చర్యం ఏమీ అక్కర్లేదు. అసలు వారికి ఒక భాషా విధానమేదీ లేదు. చదువుల్లో భాషా స్థానమేమిటో వారెప్పుడూ పట్టించుకున్న పాపాన పోలేదు. మాతృభాషాభిమానం గాదు గదా పాఠశాల విద్యలో దాని స్థానం, అవసరం గురించి కూడా వారికి ఆవగింజంత ధ్యాస ఎప్పుడూ లేదు. వాళ్ళకి కావాల్సింది కృతక విద్య, కృతక మార్కులు! వీరికి విద్యాశాఖ లొంగిపోయిందన్నమాట! దీని అర్థం ఈ శక్తులు పైనుంచే నరుక్కొచ్చాయన్న మాట! ఏ విధానమూ, శాస్త్రీయతా, ప్రజాస్వామ్య దృక్పథమూ లేని మన గొల్లభామ మార్కు విద్యాశాఖ దీనికి తలూపిందన్నమాట!!

సంస్కృతానికిప్పుడు "రాజభాష" హోదా ఉందని మనందరికీ తెలుసు. పనిలో పనిగా కేంద్రాన్ని కూడా సంతృప్తి పరచవచ్చునని మన పాలకులు గొప్ప లౌక్యాన్ని ప్రదర్శించి వుండొచ్చు. వీటికి తోడు మధ్యతరగతి పులుముకొంటున్న కృతక విలువలూ వుండనే ఉన్నాయి. తమ పిల్లలకు మార్కులు తప్ప ప్రపంచంతో పని లేదనుకునే ఈ వర్గం కార్పొరేట్ విద్యాసంస్థల వికృత విధానాలన్నిటికీ మహారాజ పోషకత్వం నెరపుతున్న వాస్తవం వుండనే ఉంది! దీనికి తోడు సంస్కృతం చుట్టూ కావలసినంత మార్మికత, భావోద్వేగాలు, మతవేశాలు ఉన్న కాలం మనది.

ఇప్పటికిప్పుడు ఇది ఐచ్ఛికం. అంటే కోరుకున్న ప్రైవేట్ సంస్థలు దీన్ని పాటించవచ్చు. అసలు వీరే కోరుకుని పైరవీ చేసి దీన్ని విధానంగా మార్పిస్తే వీళ్లు దీన్నిగాక దేన్ని పాటిస్తారు? ఇందులో వాళ్ళ ప్రయోజనాలు వాళ్లకు పుష్కలంగా వున్నాయి గదా! క్రమంగా ఇది ఒక ఫ్యాషన్‌గా, సంస్కృతిగా, సర్వాంగీకృత విధానంగా మారుతుంది. "కార్పొరేట్ స్థాయి విద్యనందించడం లక్ష్యంగా" నిర్దేశించుకొంటున్న మన ప్రభుత్వాలు (పేరుకు ఏ పార్టీ అయినా) ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇదే విధానాన్ని అమలు చేయక పోరని గ్యారంటీ ఏమీ లేదు. "పేదవాళ్లకు సంస్కృతం వద్దా? అది వాళ్ళ హక్కు గాదా?" అనే తర్కాన్ని ముందుకు తీసుకురారని కూడా ఏ గ్యారంటీ లేదు!

ఇదంతా చూశాక "ఆకాశంబున నుండి" అనే పద్యం గుర్తుకొస్తుంది. (తెలుగు భాష నేర్చుకున్న వారికి లెండి!) నిర్బంధ ఆంగ్ల మాధ్యమాన్ని రుద్ది మాతృభాషా మాధ్యమానికి స్థానమే లేకుండా చేసిన ఘనత మన ప్రభుత్వానిది. ఒక భాషగా కూడా మన చదువుల్లో తెలుగుకు నిలువ నీడ లేకుండా చేసేందుకిది దిగజారుతుందని అనుకోడంలో తప్పేముంది? ఏదో ఒక రోజు ఇదీ జరుగుతుంది!

పాపం గిడుగు రామమూర్తి!

## తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు

– **దుర్గారావు**, ఎస్.ఏ. (మాథ్స్), జికొండూరు మండలం

**అ ఆ లు, ఇ ఈ లు,**
**అక్షరం మాటున సుస్వరాల తెలుగు..**
**జో అచ్యుతానంద జోజో ముకుందా**
**లాలి పాటల దాగు లాలనే తెలుగు**
**అమ్మమ్మ, నానమ్మ, బాబాయి,**
**మావయ్య పిలుపులలో దాగున్న ప్రేమంత తెలుగు**
**కోతి కొమ్మచ్చులు**
**వైకుంఠ పాళీలు ..**
**పల్లె ఆటల చాటు**
**పలుకుబడి తెలుగు..**
**చేమంతి చెంగల్వ**
**మరుమల్లి మందార**
**పూలలో దాగున్న**
**పరిమళం తెలుగు.**
**తెలుగంటె గురువు**
**తెలుగంటె తరువు**
**తెలుగంటె గోంగూర**
**తెలుగంటె సంక్రాంతి**
**తెలుగంటె నేను**
**తెలుగంటె నువ్వు..**




# సామాజిక చైతన్యాన్ని నింపిన ఎస్.టి.ఎఫ్.ఐ. స్టడీ క్యాంపు

కె.సురేష్‌కుమార్
రాష్ట్ర సహాధ్యక్షులు
యుటియఫ్

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.టి.ఎఫ్.ఐ.) సౌత్ జోన్ స్టడీ క్యాంపు తమిళనాడుకు చెందిన సభ్య సంఘాల ఆతిథ్యంలో చెన్నైలో సెయింట్ థామస్ మౌంట్ కొండపై గల సెయింట్ థామస్ ఇంటర్నేషనల్ సెంటర్ నందు ఆగస్టు 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించబడింది.

మొదటి రోజు(ఆగస్టు 4) ఎస్.టి.ఎఫ్.ఐ.ఉపాధ్యక్షులు టి.ఎన్.పి.టి.ఎఫ్. ప్రధాన కార్యదర్శి ఎస్.మయిల్ ప్రతినిధులను, ఉపన్యాసకులను మరియు అతిథులను ఆహ్వానించారు. మాజీ పార్లమెంటు సభ్యులు టి.కె.రంగరాజన్ స్టడీ క్యాంపు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశం సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో తిరోగమిస్తున్నదని, గత 9 ఏళ్ళ కేంద్ర ప్రభుత్వ పాలనలో దేశం మరింత వెనక్కి వెళ్ళిందని, ఇలాంటి పరిస్థితులను మెరుగు పరచవలసిన బాధ్యత ఈ దేశంలోని పౌరులందరిదీ అయినప్పటికీ ఉపా ధ్యాయులకు మరింత బాధ్యత ఉందన్నారు. ఎస్.టి.ఎఫ్.ఐ. పూర్వ ప్రధానకార్యదర్శి కె.రాజేంద్రన్ సందేశ మిస్తూ కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వినాశకర నూతన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ విద్యారంగ విచ్ఛిన్న విధానాలను ఎస్.టి.ఎఫ్.ఐ. గత పాతికేళ్లుగా ఎప్పటికప్పుడు ఎండగడుతూ పోరాటాలు చేస్తున్నదని, ఇప్పటి తరం అదే వారసత్వాన్ని కొనసాగిస్తూ పోరాటాలకు మరింత పదును పెట్టాలన్నారు.

స్టడీ క్యాంపులో ఎస్.టి.ఎఫ్.ఐ. అధ్యక్షులు హరికృష్ణన్ అధ్యక్షతన జరిగిన మొదటి సెషన్ "భారత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్లు" అనే అంశంపై ప్రముఖ ఆర్థికవేత్త, భారతీదాసన్ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొ॥ వెంకటేష్ ఆత్రేయ గారు ప్రసంగించారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ వైఖరి "వాగ్దానాలు మెండు ఆచరణ మొండి"గా ఉన్నదని ఈ ప్రభుత్వం దేశానికి విపత్తులా దాపురించిందన్నారు. విధ్వంసకర ఆర్థిక విధానాలు అమలు చేస్తూ చిన్న ఉత్పత్తిదారులు, వ్యాపారస్తులను జి.ఎస్.టి. పేరుతో వేధిస్తుందన్నారు. కార్పొరేట్ అనుకూల మూలాధార ఆర్థిక విధానాల ద్వారా ప్రభుత్వ రంగాన్ని శూన్యం చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వ వినాశకర పాలనలోనే వ్యవసాయ సంక్షోభం, ఉపాధి సంక్షోభం విజృంభించిందని, సామాజిక భద్రతతో కూడిన ఉపాధి ప్రతి పౌరుని హక్కుగా పోరాడాలని పిలుపునిచ్చారు.

రెండవ సెషన్‌లో ఎస్.టి.ఎఫ్.ఐ. ప్రధాన కార్యదర్శి సి.ఎన్.భారతి ఎస్.టి.ఎఫ్.ఐ.ని ప్రాతినిధ్యం లేని రాష్ట్రాల్లో విస్తరించడానికి, ఇప్పటికే ప్రాతినిధ్యం ఉన్న రాష్ట్రాల్లో బలోపేతం చేయడానికి గల అవకాశాలు, వ్యూహాలను వివరించారు.

రెండవ రోజు(ఆగస్టు 5) మొదటి సెషన్‌లో "సమకాలీన పరిస్థితుల్లో మతసామరస్యం మరియు మార్పు కొరకు ఐక్య పోరాటాలు" అనే అంశంపై తమిళనాడు స్టేట్ ప్లాట్ ఫామ్ ఫర్ కామన్ స్కూల్ సిస్టం (టి.ఎన్.ఎస్. పి.సి.ఎస్.ఎస్.) అధ్యక్షులు డా. ప్రిన్స్ గజేంద్రబాబు ఉపన్యసించారు. గత 9ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం మతోన్మాద పునాదులపై పాలన సాగిస్తుందన్నారు. మతోన్మాదమే కాదు, కుల వివక్ష కూడా మితిమీరి పోతున్నదని, సామరస్యం మతాల మధ్యనే కాదు.. కులాల మధ్య కూడా నెలకొల్పవలసి ఉందని, అయితే ఎన్.ఇ.పి.-2020లో అది పూర్తిగా లోపించిందని, ఇలాంటి తాత్విక అంశాలను అన్ని రంగాల ప్రజలకు వివరించి ఐక్య ఉద్య మాలు నిర్మించాలన్నారు.

రెండవ సెషన్ లో "శ్రామిక మహిళల సమస్యలు మరియు సంఘటితానికై కార్యాచరణ" అనే అంశంపై ప్రముఖ విద్యావేత్త ప్రొ.చంద్ర మాట్లాడారు. ప్రపంచంలో 'మహిళలు మనుషులే కాదు' అనే కోర్టు తీర్పు కాలం పరిస్థితుల నుండి నేటి వరకు మహిళలు ఉద్యమిస్తూనే ఉన్నా ఇంకా ఏ విధంగానూ లింగ సమానత్వం రాలేదని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ పాలనలో అది మరింత వెనక్కి వెళ్లిందన్నారు. కుల, మత తత్వాల వల్ల ఎక్కువగా నష్టపోయేది, అన్ని ఉన్మాదాలకు ప్రభావితం అయ్యేది మహిళలేనని, ఎన్.ఇ.పి.-2020 దాన్ని ఇంకా ప్రోత్సహిస్తుం దన్నారు. వీటికి వ్యతిరేకంగా ఉద్య మించడానికి మహిళా చైతన్యం పెంచాలన్నారు.

మూడవరోజు(ఆగస్టు6) మొదటి సెషన్‌లో "ప్రభుత్వ విద్యారంగం పై జాతీయ విద్యా విధానం -2020 ప్రభావం" అనే అంశాన్ని ప్రముఖ విద్యావేత్త ప్రొ.కరుణానందం విజ్ఞానదాయకంగా వివరించారు. గురుకులాల కాలంలో అధికారం, ఆర్థికం, న్యాయం, పాలన వంటి అంశాలను సవర్ణులే పంచుకున్నారని, బౌద్ధులు, జైనులే దేశంలో మొట్టమొదటిగా అందరికీ విద్యను అందించే బహిరంగ పాఠశాలలను ప్రారంభించారన్నారు. ఉన్నత విద్యలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నలంద, తక్షశిల, విక్రమసింహ విశ్వవిద్యాలయాలు బౌద్ధుల కాలంలోనే గాని వేద కాలంలో లేవన్నారు. అయితే, ఎన్.ఇ.పి.-2020 తిరిగి వేద కాలంలోకి తీసుకెళ్లే మాధ్యమం అన్నారు. 'టీచర్' ఇప్పటికే 'ఎంప్లాయ్' స్థాయికి పడిపోయాడు, త్వరలో 'వర్కర్' స్థాయికి పడిపోతాడు అన్నారు. ఎన్.ఇ.పి.-2020ని తిప్పి కొట్టకపోతే ఆధునిక భారతం అంధ భారతంగా మారుతుందన్నారు.

చివరి సెషన్‌లో ఎస్.టి.ఎఫ్.ఐ. అధ్యక్షులు హరికృష్ణన్ భవిష్యత్ కర్తవ్యాలను వివరించారు. స్టడీ క్యాంపు వివిధ సెషన్లకు ఎస్.టి.ఎఫ్.ఐ. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు అధ్యక్షత వహించారు. ఈ క్రమంలో మూడవరోజు మొదటి సెషన్ కు ఏపియుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ అధ్యక్షత వహించారు. ప్రతి సెషన్ లో అతిథులు, వక్తలను సన్మానించారు. ప్రతి సెషన్ ముగిసిన వెంటనే గ్రూపు చర్చలు నిర్వహించి ప్రశ్నలకు సమాధానాలు వివరించారు. ఏపియుటియఫ్ నుండి వివిధ సెషన్ల చర్చల్లో యు.రాజశేఖర్, ఎన్.నాగమణి, బి.గోపిమూర్తి పాల్గొన్నారు. ఈ స్టడీ క్యాంపు ప్రతినిధులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై సరైన అవగాహనతో కూడిన చైతన్యాన్ని నింపడమే గాక కర్తవ్య బోధ చేసింది.

తమిళనాడుకు చెందిన ఎస్.టి.ఎఫ్.ఐ.సభ్య సంఘాలు ప్రతినిధులందరికీ మంచి ఆహ్లాదకరమైన సౌకర్యాలతో కూడిన వసతినివ్వడమే గాక వివిధ రకాల ఆహార పదార్థాలతో మంచి భోజన వసతి, అల్పాహారం, తేనీటి సౌకర్యాలు కల్పించారు. రెండవ రోజు (ఆగస్టు 5) ఆటవిడుపుగా ఎలియట్స్ బీచ్‌కు ప్రతినిధులందరూ ప్రత్యేక బస్సులో వెళ్ళి రావడం ఒక అనుభూతి.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కేరళ, తమిళనాడు నుండి ప్రతినిధులు పాల్గొన్న ఈ స్టడీ క్యాంపులో ఏపియుటియఫ్ నుండి కె.ఎస్.ఎస్. ప్రసాద్, కె.సురేష్ కుమార్, బి.గోపిమూర్తి, బి.లక్ష్మీరాజా, ఎన్.నాగమణి, ఎస్.ఎస్.నాయుడు, వి.కోటేశ్వరప్ప, యు.రాజశేఖర్, జి.వి.రమణ, రవి, ఎ.సుందరయ్య, ఈశ్వర్ రావు, ఎస్.ఎస్.నాగమణి, టి.అప్పారావు, వీరాంజనేయులు, దేవేంద్రమ్మ పాల్గొన్నారు.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తి వారివీధి, గవర్నరుపేట, విజయవాడ.520002.

ఇ-మెయిల్ **:ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

మీకు తెలుసా...

## ప్రాథమిక తరగతుల పాఠ్యాంశాలు మరియు వర్క్‌బుక్స్ భారం

| | 1వ తరగతి | | | 2వ తరగతి | | | 3వ తరగతి | | | 4వ తరగతి | | | 5వ తరగతి | | | పాఠ్యాంశాల మొత్తం | వర్క్‌బుక్స్ మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పాఠ్యాంశం | వర్క్‌బుక్ | మొత్తం | పాఠ్యాంశం | వర్క్‌బుక్ | మొత్తం | పాఠ్యాంశం | వర్క్‌బుక్ | మొత్తం | పాఠ్యాంశం | వర్క్‌బుక్ | మొత్తం | పాఠ్యాంశం | వర్క్‌బుక్ | మొత్తం | | |
| తెలుగు చాప్టర్స్ | 18 | 18 | 36 | 18 | 18 | 36 | 9 | 9 | 18 | 9 | 9 | 18 | 10 | 10 | 20 | 64 | 64 |
| పేజీలు | 116 | 95 | 211 | 122 | 72 | 194 | 120 | 86 | 206 | 120 | 94 | 214 | 130 | 86 | 216 | 608 | 433 |
| ఇంగ్లీషు చాప్టర్స్ | 16 | 16 | 32 | 15 | 15 | 30 | 8 | 8 | 16 | 8 | 8 | 16 | 8 | 8 | 16 | 55 | 55 |
| పేజీలు | 151 | 120 | 271 | 139 | 126 | 265 | 135 | 92 | 227 | 147 | 120 | 267 | 147 | 132 | 279 | 719 | 590 |
| గణితం చాప్టర్స్ | 9 | 9 | 18 | 9 | 9 | 18 | 10 | 10 | 20 | 10 | 10 | 20 | 10 | 10 | 20 | 48 | 48 |
| పేజీలు | 128 | 194 | 322 | 146 | 228 | 374 | 207 | 268 | 475 | 227 | 227 | 454 | 243 | 250 | 493 | 951 | 1167 |
| ఇవిఎస్ చాప్టర్స్ | | | 0 | | | 0 | 11 | 11 | 22 | 11 | 11 | 22 | 11 | 11 | 22 | 33 | 33 |
| పేజీలు | | | 0 | | | 0 | 232 | 232 | 464 | 211 | 188 | 399 | 220 | 196 | 416 | 663 | 616 |
| చాప్టర్స్ మొత్తం | 43 | 43 | 86 | 42 | 42 | 84 | 38 | 38 | 76 | 38 | 38 | 76 | 39 | 39 | 78 | | **400** |
| పేజీలు మొత్తం | 395 | 409 | 804 | 407 | 426 | 833 | 694 | 678 | 1372 | 705 | 629 | 1334 | 740 | 664 | 1404 | | **5747** |

# యుటియఫ్ ప్రాతినిధ్యాలు

**పాఠశాల విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై యుటియఫ్ రాష్ట్ర కమిటీ ఆగష్టు నెలలో పాఠశాల విద్యాశాఖ మంత్రి, అధికారులు మరియు ఇతర శాఖల అధికారులతో పలు ప్రాతినిధ్యాలు చేయటం జరిగింది.**

**03.08.2023**

2023-24 విద్యా సంవత్సరంకు అకడమిక్ క్యాలెండర్‌లో సూచించిన విధంగా పాఠశాలల పని దినాలు, పని గంటలు సక్రమంగా అమలు చేయాలని, ఐచ్ఛిక సెలవులు, లోకల్ సెలవులు నిబంధన ప్రకారం వాడుకునే స్వేచ్ఛ పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు వుండేటట్లు తగు ఆదేశములు ఇవ్వాలని, అలాగే పాఠశాల పనివేళలలో ఎలాంటి ఆన్‌లైన్ ట్రైనింగ్స్‌ని నిర్వహించరాదని కోరుతూ ఎస్‌సిఇఆర్‌టి డైరక్టర్‌కు ఆగష్టు 3న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**07.08.2023**

ఉపాధ్యాయులకు జూన్ నెలలో జరిగిన బదిలీలు, రేషనలైజేషన్, ప్రమోషన్ల నేపథ్యంలో బదిలీ అయిన వారికి కేడర్ స్ట్రెంత్‌ని అప్‌డేట్ చేయడంలో ఆలస్యం జరిగింది. బదిలీల ఉత్తర్వులు జిఓ 47కు ఆర్థికశాఖ అనుమతి లేకపోవడం వల్ల కూడా జీతాల సమస్య ఏర్పడింది. దీనివలన గత రెండు నెలలుగా దాదాపు 8వేలమంది ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేదు. ప్రస్తుతం బదిలీల జిఓ 47కు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చినట్లుగా అధికారులు తెలియజేసారు. సుమారు 450 ఉన్నత పాఠశాలలకు కొత్తగా గెజిటెడ్ హెచ్‌ఎం పోస్టు మంజూరు చేసియున్నారు. సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు డిడిఓ కోడ్స్‌ను కేటాయించవలసియున్నది.

పై రెండు కారణాల రీత్యా అరియర్ బిల్లులు ఆగష్టు 10వ తేదీలోగా సమర్పించడం సాధ్యంకాదు. కావున దీనిని ఒక ప్రత్యేక సందర్భంగా భావించి ఉపాధ్యాయుల జీతాల అరియర్ బిల్లులు సమర్పించుటకు గడువును ఆగస్టు 15వ తేదీవరకు పొడించ వలసినదిగా కోరుతూ స్టేట్ ట్రజరీ కార్యాలయం డైరక్టర్‌కు ఆగష్టు 7న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**14.08.2023**

2023 జూన్ నెలలో 53వేలమందికి పైగా ఉపాధ్యాయులు బదిలీలు, రీ-అపార్షన్, ప్రమోషన్స్ వల్ల స్థాన చలనం పొందారు. వీరిలో సుమారు 8 వేలమందికి కేడర్ స్ట్రెంత్ అప్‌డేషన్ ఇబ్బంది వల్ల ఇప్పటికే జీతాలు రాలేదు. ఇప్పటికీ విద్యాశాఖ నుండి డిటిఏ వారికి సదరు కేడర్ స్ట్రెంత్ అప్‌డేట్ చేసారు. అయితే ఈ నెల జనరల్ జీతాల బిల్లులతోపాటు అరియర్ బిల్లులు సమర్పించుటకు అవకాశం కల్పించమని డిటిఏ గారిని విద్యాశాఖ నుంచి కోరవలసి నదిగా కోరుతూ పాఠశాల విద్య కమీషనర్‌కు ఆగష్టు 14న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**16.08.2023**

జీఓ117 అమలు పేరుతో రీ-అపోర్షన్ మెంట్ జరిపి టీచర్ పోస్టులను సర్దుబాటు చేసియున్నారు. దీనివల్ల ఉపాధ్యాయులపై పనిభారం పెరిగింది. జూన్ నెలలో రీ-అపార్షన్ మెంట్‌తో బాటు ప్రమోషన్లు, బదిలీలు జరిపియున్నారు. వీటితో బాటు ప్లస్ టూ తరగతులు చెప్పేందుకు స్కూల్ అసిస్టెంట్లను నియమించారు. ఎం.ఇ.ఒ-2లుగా హెడ్మాస్టర్ లను నియమించారు. వీరిలో సుమారు 15000 మంది పైగా టీచర్లకు రెండు నెలలుగా జీతాలు లేవు. అప్ గ్రేడ్ చేసిన పాఠశాలలకు డీడీఓ కోడ్స్ ఇంతవరకు ఇవ్వలేదు. ఈ జీతాల సమస్య ఎప్పటికి పరిష్కారం అవుతుందో తెలియదు. అదీ కాక, బదిలీ అయిన వారు సుమారు 600మంది ఇప్పటికీ రిలీవ్ కాలేదు.

ఈ సమస్యలు పరిష్కారం కాకుండానే మరోసారి జీఓ 117 ప్రకారం వర్క్ అడ్జస్ట్ మెంట్ చేస్తామంటున్నారు. ఈ పరిణామాల పట్ల ఉపాధ్యాయులు ఎంతో ఆవేదనతో ఉన్నారు. ఇవేవీ గమనించకుండా డిఇఓలు టీచర్లను దూర ప్రాంతాలకు వర్క్ అడ్జస్ట్ మెంట్ చేస్తున్నారు. ఈ పరిస్థితులు మరింత గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి.

సమస్యలు పరిష్కారం చేయకుండా, ఉపాధ్యాయులపై పడుతున్న పనిభారం గమనించకుండా బలవంతంగా అమలు చేయడాన్ని యుటియఫ్ వ్యతిరేకిస్తున్నది. కాబట్టి, జీఓ117 అమలుపై పునః సమీక్షించాలని, ఉపా ధ్యాయులపై పనిభారం తగ్గించాలని, వర్క్ అడ్జస్ట్ మెంట్ నిలిపి వేయాలని, ఉపాధ్యాయుల జీతాల సమస్య వెంటనే పరిష్కారం అయ్యేందుకు డైరక్టర్ గారు తక్షణమే జోక్యం చేసుకోవాలని లేనియెడల ఆగష్టు 22న పాఠశాల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి సమస్య పరిష్కారం అయ్యేవరకు కొనసాగిస్తామని పాఠశాల విద్య డైరక్టర్‌కు ఆగష్టు 16న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**16.08.2023**

2023 జూలై 31 విద్యార్థుల రోల్ ఆధారంగా ఉపాధ్యాయులను పని సర్దుబాటు చేయనున్నారు. ఈ సర్దుబాటు ప్రక్రియకంటే ముందు గత బదిలీలలో బదిలీ అయి రిలీవర్ రాని కారణంగా రిలీవ్ కాని ఉపాధ్యాయులు చాలామంది ఉన్నారు.

కావున 2023 జూన్‌లో బదిలీలు అయి రిలీవర్ రాని కారణంగా రిలీవ్ కాని ఉపాధ్యాయుల అందరిని రిలీవ్ చేయవలసి నదిగా కోరుతూ పాఠశాల విద్య కమీషనర్‌కు ఆగష్టు 16న ప్రాతినిధ్యం చేయడం రిగింది.

**18.08.2023**

31.07.2023 నాటి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పని సర్దుబాటు చేయమని ఆదేశాలు ఇచ్చియున్నారు. జూన్ నెలలో బదిలీలు జరిపి, జీతాల సమస్య పరిష్కారం చేయకుండా వెనువెంటనే పని సర్దుబాటు చేయడం పట్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పని సర్దుబాటు ఏ విధంగా చేయవలెనో వ్రాతపూర్వక ఉత్తర్వులు లేనందున జిల్లాలలో విద్యాశాఖ అధికారులు రకరకాలుగా వ్యవహరిస్తున్నారు. కాబట్టి ఈ క్రింది అంశాలపై వ్రాతపూర్వకంగా స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.

(1) ఉపాధ్యాయుల పనిసర్దుబాటు అదే మండలం లేదా ప్రక్కన ఉన్న మండలాల వరకే పరిమితం చేయాలి. మున్సిపల్ ఉపా ధ్యాయులను ప్రక్క మున్సిపాలిటీ వరకే పరిమితం చేయాలి. ఏ ఉపాధ్యాయుడిని 20 కి.మీ. దూరం మించి సర్దుబాటు చేయరాదు.

(2) అవసరానికి మించి ఉన్న సర్‌ప్లస్ సెకండరీగ్రేడ్ టీచర్లను 15కంటే ఎక్కువ విద్యార్థులున్న పాఠశాలలకు కేటాయించాలి.

(3) సబ్జక్ట్ టీచర్లకు సంబంధించి హైస్కూల్ ఉపాధ్యాయులపై పనిభారం ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున వారిని అవసరం మేరకు మాత్రమే వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేయాలి.

(4) కర్నూలు జిల్లా మినహా మిగిలిన జిల్లాలలో సెకండరీగ్రేడ్ టీచర్ల సంఖ్య అవసరమైన దానికంటే ఎక్కువ ఉన్నది. ఇటువంటి సందర్భంలో సెకండరీగ్రేడ్ టీచర్ల సర్దుబాటు పరిమితంగా ఉండాలి. కాని, సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులను ఎక్కువ మందిని సర్‌ప్లస్ పేరుతో వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేస్తున్నారు. కాబట్టి అవసరమైన మేరకే సెకండరీగ్రేడ్ టీచర్స్ సర్దుబాటు ఉండాలి.

(5) 98కంటే తక్కువ విద్యార్థులున్న ప్రీహైస్కూల్స్‌లో గత బదిలీలలో స్కూల్ అసిస్టెంట్లను తొలగించి సెకండరీగ్రేడ్ టీచర్లను ఇవ్వడం జరిగింది. ఇప్పుడు మరల అదే స్కూల్స్‌కు జిఓ 60 ప్రకారం స్కూల్ అసిస్టెంట్లను ఇస్తున్నారు. దీనివల్ల అక్కడ వున్న సెకండరీగ్రేడ్ టీచర్లను తొలగిస్తున్నారు. ఇది సరికాదు. అక్కడ పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్లను తొలగించకుండా స్కూల్ అసిస్టెంట్లను అదనంగా ఇవ్వాలి.

(6) గత బదిలీలలో బదిలీపై వెళ్లిన వారికి ఇచ్చిన ఉత్తర్వులలో అవసరమైన సందర్భంలో వర్క్‌అడ్జస్ట్‌మెంట్‌లో కదలవలసి ఉంటుందని పేర్కొన్నారు. కాని, ఇప్పుడు వారిని మినహాయించి అంతకంటే ముందునుండి ఆ పాఠశాలలో పనిచేస్తున్న వారిని వర్క్ అడ్జస్ట్‌మెంట్‌లో కదుపుతున్నారు. బదిలీ ఉత్తర్వులలో పేర్కొన్న ప్రకారమే నూతనంగా బదిలీపై వెళ్ళిన వారిని వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేయాలి.

(7) అవసరం లేకపోయినప్పటికీ కొన్ని పాఠశాలలకు మిగులు సర్‌ప్లస్ పోస్టులు సర్దుబాటు చేసారు. ఆ పోస్టులలో 1998, 2008 మినిమమ్ టైంస్కేల్ టీచర్లను నియమించారు. వారందరూ సర్వీస్‌లో జూనియర్లు. పని సర్దుబాటు ప్రక్రియలో మినిమమ్ టైంస్కేల్ టీచర్లను కదపకుండా రెగ్యులర్ టీచర్లను వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేస్తున్నారు. రెగ్యులర్ టీచర్లకు బదులు సర్వీస్‌లో జూనియర్లు అయిన మినిమం టైం స్కేల్ టీచర్లనే వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేయాలి. ఈ మేరకు పాఠశాల విద్య కమీషనర్ & డైరక్టర్‌కు ఆగష్టు 18న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**23.08.2023**

ఉపాధ్యాయులకు జూన్ నెలలో జరిగిన బదిలీలు, రేషనలైజేషన్, ప్రమోషన్ల నేపథ్యంలో బదిలీ అయిన వారికి కేడర్ స్ట్రెంత్‌ని అప్‌డేట్ చేయడంలో ఆలస్యం జరిగింది. బదిలీల ఉత్తర్వులు జిఓ 47కు ఆర్థికశాఖ అనుమతి లేకపోవడం వల్ల కూడా జీతాల సమస్య ఏర్పడింది. దీనివలన గత మూడు నెలలుగా దాదాపు 8వేలమంది ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేదు. కావున దీనిని ఒక ప్రత్యేక సందర్భంగా భావించి ఉపా ధ్యాయుల జీతాల అరియర్ బిల్లులతో సహా రెగ్యులర్ బిల్లులు సమర్పించుటకు గడువును ఆగస్టు 29 వరకు పొడించవలసినదిగా కోరుతూ స్టేట్ ట్రజరీ కార్యాలయం డైరక్టర్‌కు ఆగష్టు 23న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**29.08.2023**

రాష్ట్ర విద్యాశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు మొత్తం 2,05,163మంది వివరాలు డిఓపిపిలో అప్‌డేట్ చేయుట జరిగింది. సిఎఫ్ఎంఎస్ వారు కూడా సదరు డేటాను ధృవీకరించినట్లు తెలియవచ్చినది. ఈ నేపథ్యంలో మొత్తం విద్యాశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆగష్టు 2023 నెల జీతభత్యాలు ఈరోజు వరకు సమర్పించే వీలు లేకపోయింది.

కావున అప్‌డేట్ చేసిన డేటాను రాష్ట్రంలోని అందరు ఖజానా అధికారులకు పంపి ఈ నెల జీతభత్యాల బిల్లులు ఆగష్టు 31 వరకు స్వీకరించేలాగున తగు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతూ డైరక్టర్ ఆఫ్ ట్రజరీస్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర ఖజానా అధికారికి ఆగష్టు 29న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

# జిల్లాల మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు

**పార్వతీపురం**

## ప్రవీణ్‌ప్రకాశ్ వైఖరి మార్చుకోవాలి

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహంకార పూరిత వైఖరిని మార్చు కోవాలని యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశం డిమాండ్ చేసింది. ఈ కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన రావు మాట్లాడుతూ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్షేత్ర పర్యనలు ఉపాధ్యాయులను, అధికారులను భయభ్రాంతులు చేసేలా ఉన్నాయన్నారు.

జిల్లా అధ్యక్షులు టి.రమేష్ మాట్లాడుతూ ఈనెల 23న అమరావతిలో జరిగే 12 గంటల ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కె.విజరుకుమార్, కోశాధికారి మురళి, రాష్ట్ర కౌన్సిలర్లు డి.ప్రకాష్, పి.మధు, పిబి రాయుడు, రోజరమణి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సిఆర్‌టిలను రెగ్యులర్ చేయాలి : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల అందర్నీ రెగ్యులర్ చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఆర్‌టిల సంఘ సమావేశం జరిగింది. ఈసందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ ప్రస్తుతం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలను రెగ్యులర్ చేయాలని, ఇది వరకు ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయాలని కోరారు. సిఆర్‌టిలను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఈనెల 25న డిఇఒ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి, అనంతరం కలెక్టర్‌కు వినతిని అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సిఆర్‌టి నాయకులు. కొమ్ము మురళీకృష్ణ, దప్పుకోట ప్రశాంత కుమార్, ఆరిక వెంకటరావు, నాగం దొర హాజరయ్యారు.

**తిరుపతి**

## పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) తిరుపతి జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ అధ్యక్షతన వెంకటగిరిలోని పింజల వీరయ్య కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయటానికి జీవో 117ను అమలు చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. జీవో 117 అమలుతో ప్రాథమిక పాఠశాలలు మూతపడే దశకు మారాయన్నారు.

ఈసమావేశాన్ని ప్రారంభించిన యుటియఫ్ రాష్ట్రకార్యదర్శి ఎస్ఎస్.నాయుడు మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులు, రేషనలై జేషన్ చేసి మూడు నెలలు కూడా గడవకముందే మళ్లీ వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో ఉపాధ్యాయ లోకాన్ని గందరగోళాన్ని గురి చేయడం ప్రభుత్వ కక్ష సాధింపు చర్యంగా కనిపిస్తుందన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాలరెడ్డి ప్రసంగిస్తూ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలన్నింటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ విలీన పాఠశాల ఉపా ధ్యాయుల సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో కుమారస్వామి, ఉదయకుమార్, సదాశివరెడ్డి, శేఖర్, శ్రీదేవి, నిర్మల, పద్మజ, సూర్యప్రకాష్, రమేష్ నాయుడు, రాజేష్ బాబు, రామచంద్రయ్య, ఆదినారాయణ, ఎం.వెంకటేశ్వర్లు, చలపతి, అశోక్ బాబు, శ్రీహరి, మస్తానయ్య, వెంకటకష్ణ, శ్రీనివాసులు, మోహన్ బాబు, బండి మధు, హరిబాబు, సుధీర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

**చిత్తూరు**

## ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

ఉద్యోగ ఉపాధ్యాయులు అనుభవిస్తున్న సర్వహక్కులు ఉద్యమాల ద్వారానే సాధించబడ్డాయని, పాలకుల దయా దాక్షిణ్యాల మీద ఆధారపడి హక్కులు రాలేదని యుటిఎఫ్ చిత్తూరు జిల్లా మధ్యంతర కౌన్సిల్‌లో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. ఆదివారం చిత్తూరు జిల్లా యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు పలమనేరులోని లయన్స్ క్లబ్ సమావేశ మందిరంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమశేఖర్ నాయుడు అధ్యక్షతన జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం హాజరై మాట్లాడారు. గతంలో సాధించుకున్న హక్కులను పాలకవర్గాలు కాలరాస్తున్నాయని, ప్రజాస్వామిక హక్కులు లేకుండా చేస్తున్నాయని, వీటిని కాపాడుకోవడానికి నిరంతరం ఉద్యమాలు చేయాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నిరంతరం సంబంధాలు కలిగి ఉండి ప్రభుత్వ విధ్యారంగాన్ని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలు రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయ హక్కులను సాధించడానికి గడచిన 50 సంవత్సరాలుగా యుటిఎఫ్ నిరంతర కృషి చేసిందని, ఉపాధ్యాయుల హక్కులు కాపాడడానికి ఎంతో మంది నాయకులు తమ జీవితాలను త్యాగం చేశారని తెలియజేశారు. నిర్బంధాలు, ఒత్తిడులు ఎదురైనా, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడటం కోసం ఉపాధ్యాయుల సంక్షేమాన్ని సాధించాడానికి నిరంతరం కషి చేస్తుందని తెలియజేశారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతిరెడ్డి మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని

ఉద్యోగ, ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తుంటే ఆ డిమాండ్‌ని పక్కనపెట్టి మరొక కొత్తని విధానాన్ని తెచ్చే ప్రయత్నం సరికాదన్నారు.

యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యవర్మ జివి.రమణ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లా కార్యదర్శులు యుటిఎఫ్ భవిష్యత్తులో చేసే పోరాటాల మీద కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు మునిరత్నం, రెహానా బేగం, కోశాధికారి ప్రసన్న కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ సిపి.ప్రకాష్, జిల్లా కార్యదర్శులు కష్ణమూర్తి, ఏకాంబరం ఈశ్వర్ మహేంద్ర, మణిగండన్, రెడ్డెప్ప నాయుడు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు యుగంధర్, ప్రజాసంఘాల నాయకులు గంగరాజు, ఓబుల రాజు, గిరిధర్ గుప్తా, భువనేశ్వరి, మల్లారపు నాగార్జున, సబ్ కమిటీ కన్వీనర్లు సరిత, రమణ, దీనావతి, స్థానిక డివిజన్ నాయకులు వేమ చంద్రారెడ్డి, శశికుమార్, పిసి బాబు, శివశంకర్, నిర్మల, గురునాధం, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, గురుమూర్తి శెట్టి, పాపయ్య, నాగభూషణం, పురుషోత్తం పాల్గొన్నారు.

**శ్రీసత్యసాయి**

**విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని విధుల నుంచి తప్పించాలి**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ అత్యవసర మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఎస్. జయచంద్రా రెడ్డి అధ్యక్షతన పెనుకొండలో జరిగింది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ప్రవీణ్ ప్రకాష్ వ్యవహార శైలిపై కార్యాచరణకు సిద్ధమావుతున్నామని, ప్రభుత్వం స్పందించి తక్షణం విధుల నుండి తప్పించాలని ప్రభుత్వం స్పందించక పోతే ఆందోళనలు చెప్పడతామని తెలియచేసారు. ప్రభుత్వ విద్యారంగాన్ని తిరోగమనానికి తీసుకెళ్లే జి.ఓ.117ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగేంద్ర మాట్లాడుతూ విలీనం జరిగిన పాఠశాలను సెర్వే చేసి సెర్వే పత్రాలతో నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు. ఎఫ్.ఏ.1 పరీక్షలు జరిపిన తీరు కూడా ఆక్షేపణమని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుటకోసం ఉపాధ్యాయుల సంక్షేమం పైన ప్రత్యేక దృష్టిని యుటియఫ్ సారిస్తుందని అన్నారు. ఈ కౌన్సిల్ సమావేశం నందు ఇతర సంఘల నుండి పి.నాగార్జున రెడ్డి ఎస్.గంగాధర్ యుటియఫ్ పట్ల ఆకర్శితులై యుటియఫ్ లో చేరడం జరిగింది.

ఇటీవల జరిగిన బదిలీల కారణంగా ఖాళీలు ఏర్పడిన ఆఫీస్ బేరర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శిగా ఎం. సుధాకర్, జిల్లా కోశాధికారి గా డి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి గా కె.శివశంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయచంద్ర రెడ్డి, కె.నాగేంద్ర గౌరవాధ్యక్షులు కె.భూతన్న, సహాధ్యక్షులు పి.బాబు, కోశాధికారి సుధాకర్, జిల్లా కార్యదర్శులు తహీర్ వలి, ఇ. నారాయణ స్వామి, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్.టి.ఎఫ్.ఐ. ఆవిర్భావ దినోత్సవం

**ఏలూరు**

ఎస్.టి.ఎఫ్.ఐ 24వ ఆవిర్భావ దినోత్సవం జిల్లా కేంద్రాల్లో, తాలూకా కేంద్రాల్లో పతాకావిష్కరణ జరిగినవి. ఏలూరు జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి ఎస్.టి.ఎఫ్.ఐ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. సాబ్జి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానం ఏకపక్షంగా అమలు చేస్తూ విద్యారంగంలో విధ్వంసాన్ని సృష్టిస్తుందన్నారు. ఏకపక్షంగా నూతన జాతియ విద్యా విధానాన్ని అమలు చేయుడానికి నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఎస్.టి.ఎఫ్.ఐ భాగస్వామ్య సంఘాలు అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ ముస్తఫాలీ ఆర్ రవికుమార్ రాష్ట్ర కార్యదర్శి సుభాషిని జిల్లా కోశాధికారి రంగమోహన్ కన్వీనర్ మోహన్ రావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పీవీ నరసింహారావు గారు జిల్లా కార్యదర్శిలు శివ శంకర్రావు, సుధారాణి, కమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కడప**

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆగష్టు 12న కడపలో నిర్వహించారు. ఈ సందర్భంగా కడపలోని యుటియఫ్ భవన్‌లో ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా లక్ష్మిరాజా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ్‌కుమార్, పాలెం మహేష్‌బాబు, కోశాధికారి నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**నంద్యాల**

**డోన్ :** సిపిఎస్ రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకట సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎం.వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టిఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎం.వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎస్.టి.ఎఫ్.ఐ. ఏర్పడినప్పటి నుండి వివిధ రాష్ట్రాల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ గౌరవా ధ్యక్షులు నర్సిం హులు, మండల గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు సుబ్బా రాయుడు, రమేష్, ప్రసాద్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,అల్లిపీరా, రఘునాథ్, చంద్ర మోహన్, రాజకుల్లాయప్ప,రాజన్న, మధు,మాణిక్యంశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం




ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో యునెస్కో ఆధ్వర్యంలో 1965 సెప్టెంబర్ 8వ తేదీన ప్రపంచ దేశాల విద్యాశాఖామంత్రులు ఇరాన్‌లోని టెహ్రాన్ లో సమావేశమై, ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 8వ తేదీన "ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవం" జరపాలని నిర్ణయించారు. 1966 నుంచి సెప్టెంబర్ 8వ తేదీన అక్షరాస్యత దినోత్సవం జరుపుకుంటున్నారు. సమాజం అభివృద్ధి సాధించాలంటే, శిశు మరణాలు అరికట్టేందుకు, జనాభా నియంత్రణకు, లింగ వివక్షత నిర్మూలనకు, బాల్యవివాహాలు అరికట్టేందుకు అక్షరాస్యత ఎంతో అవసరం. దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని దేశాలు, రాష్ట్రాలు విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యపై "గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్" ప్రకారం ప్రతీ 5గురు పురుషుల్లో ఒకరు నిరక్షరాస్యుడుగా, మహిళల్లో మూడొంతుల్లో రెండు వంతులు నిరక్షరాస్యులుగా ఉన్నారు అని తెలిపింది. దక్షిణ మరియు పశ్చిమ ఆసియా దేశాల్లో 57.6% శాతం అతి తక్కువ అక్షరాస్యత కలిగి ఉండుట గమనార్హం.

ఇక మనదేశానికి స్వాతంత్ర్య వచ్చే సమయానికి కేవలం 12%శాతం అక్షరాస్యత కలిగి ఉంది. 76 సంవత్సరాల మన పాలనలో సగటు అక్షరాస్యత 74% శాతం వరకు చేరింది. తెలంగాణలో 72.8% శాతం, ఆంధ్రప్రదేశ్ లో 66.4% శాతం అక్షరాస్యత కలిగి ఉంది. దేశంలోనే వంద శాతం అక్షరాస్యత (97.2 శాతం) సాధించిన రాష్ట్రం కేరళ. బీహార్ అతి తక్కువ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా ఉంది. దేశంలోనే విద్యకు ఎక్కువ బడ్జెట్ కేటాయింపులు చేస్తున్న రాష్ట్రం ఢిల్లీ ప్రభుత్వం. ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం విద్య కొరకు 1.12 లక్షలు కోట్లు కేటాయించారు. ఇవి మనదేశ జనాభాకు అనుగుణంగా లేని కేటాయింపులు. "కొఠారి కమిషన్" నివేదిక ప్రకారం మనదేశ "జి.డి.పి" లో కనీసం 6% శాతం నిధులు విద్యా రంగానికి కేటాయించాలి. కానీ నేటికీ 2.9% శాతం నిధులే కేటాయించడం గమనార్హం. దేశంలో గొప్పగా చెప్పుకునే విశ్వవిద్యాలయాల్లో, యన్.ఐ.టిలల్లో, ప్రతిష్టాత్మకమైన వివిధ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు లేవు. టీచింగ్ స్టాఫ్ అంతత మాత్రమే. రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కు బడ్జెట్లో కోతలు విధిస్తున్నారు.

ఐ.ప్రసాదరావు
సంపాదకవర్గ సభ్యులు

ప్రపంచంలోనే అత్యధిక నిధులు విద్యారంగానికి కేటాయిస్తున్న దేశాలు నార్వే, చిలీ.. ఈ దేశాలు వారి జిడిపి లో సుమారు 6.6% శాతం విద్య కోసం వెచ్చిస్తున్నారు. న్యూజిలాండ్ 6.2%, బ్రిటన్ 6.1%, అమెరికా 6% వారి వారి జిడిపి నుంచి కేటాయిస్తూ విద్యా రంగాన్ని బలోపేతం చేస్తున్నారు. అందుచేతనే "మానవ అభివృద్ధి సూచిక"లో మనకంటే అనేక రెట్లు మెరుగ్గా ఉన్నారు.

యూ.పి.ఏ హాయాంలో "సాక్షర భారత్" పేరుతో వయోజన విద్యాభివృద్ధికి కృషి చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం "నవభారత సాక్షరత" పేరుతో వయోజన విద్యాభివృద్ధికి కృషి చేస్తుంది. అయినప్పటికీ 1.1 కోట్ల మంది బాలికలు చదువుకు దూరంగా ఉన్నారు మరియు సంతకాలు పెట్టే వయోజనులే అధిక సంఖ్యలో ఉన్నారు అని నివేదికలు చెబుతున్నాయి.

మనదేశంలో నేటికీ పితృస్వామ్య కుటుంబ వ్యవస్థ ఉండుట వలన ఆడపిల్లల చదువుకు ప్రాధాన్యత ఇచ్చుట లేదు. అందుచేతనే లింగ వివక్షత, బాల్యవివాహాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. అతి త్వరలో భారత్ దేశాన్ని 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందిస్తాం అని చెబుతున్న పాలకులు విద్యా రంగాన్ని విస్మరించడం శోచనీయం. సరికదా నూతన విద్యా విధానం-2020 ద్వారా అసంబద్ధాలు పెంచే విధానాలు ప్రవేశపెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగు సంవత్సరాలుగా "నాడు - నేడు" పేరుతో పాఠశాలలకు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నారు. కానీ మెర్జింగ్ పేరుతో, 117 జీవో ద్వారా ప్రాథమిక విద్యను కూకటివేళ్లతో పెకలించారు. దీనికి తోడు, తెలుగు మీడియం దాదాపు కనుమరుగు చేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి అధిక నిధులు సమకూర్చాలి. ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి. బాలికలు, మహిళలకు భద్రత రక్షణ కల్పించాలి. బడుగు బలహీన వర్గాల వారికి నాణ్యమైన చదువు అందించే ఏర్పాటు చేయాలి. గిరిజనుల, మైనారిటీ వర్గాలకు మేలు చేయాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట వేయాలి.

ముఖ్యంగా మనదేశంలో ఉన్న సామాజిక అసమానతలు, ఆర్థిక అసమానతలు నిర్మూలనకు అక్షరాస్యతే ఆయుధం అని గ్రహించాలి. కుటుంబ హోదా, దేశం యొక్క హోదా పెరగటానికి అక్షరాస్యతే కొలబద్ద అనే భావన మరువరాదు.. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే అక్షరాస్యత అనే పునాది మీదే ఆధారపడి ఉంటుంది అనే వాస్తవాన్ని గ్రహించాలి.

# హేతువు - అన్వేషణ చేయాలి

ఎన్.వెంకటేశ్వర్లు
UTF రాష్ట్ర అధ్యక్షులు

హేతువు అంటే కారణం. ప్రతి సంఘటన వెనుక ఉన్న కారణాన్ని అన్వేషణ చేస్తేనే వాస్తవ దృష్టి అదే శాస్త్రీయ దృక్పథం అలవడుతుంది. చిన్ననాడు పిల్లలు ప్రశ్నల మీద ప్రశ్నలు అడుగుతూ ఉంటారు. ఓపిగ్గా సమాధానం చెబితే ఈ విశ్వం గురించి అన్వేషణ చేయాలనే తృష్ణ ఏర్పరిచిన వారమవుతాం. ప్రశ్నకు జవాబులు అనవసరమని, వాళ్ళ ప్రశ్నలు చంపేస్తే వాళ్ళు ఎదుటి వారు చెప్పిన దాన్ని అనుసరించే వారీగా తయారు అవుతారు. కారణం అన్వేషించే పని నిరంతరం చేసేదిగా ఉండాలి. దీనివల్ల ఎలాంటి సమస్యలైనా పరిష్కారం చేసే తార్కిక పద్ధతి అలవాటు పడుతుంది. **సమస్య వస్తే కృంగిపోయి తనువు చాలించే దుర్భర మనస్తత్వం వైపు ప్రయాణించరు.** నిర్భయంగా సమస్యను ఎదుర్కొనే శక్తి వస్తుంది. సమకాలీన సమాజంలో ఆదర్శంగా నిలబడతారు. మానవులలో ప్రత్యేక లక్షణాన్ని సంతరించుకుంటారు. అందుకనే హేతువుని అన్వేషణ చేయటం అంత తేలిక కాదు, అది నిరంతర కృషి, అధ్యయనం, పరిశీలన ద్వారానే అలవడుతుంది.

**మానవ అభివృద్ధిలో....**

ఆహారం ఉడుకుతున్న పాత్ర పై మూత పెట్టి,ఆ మూత కదలకుండా రాయి ఉంచితే పాత్ర కిందకి పడిపోవడానికి కారణాన్ని అన్వేషించడం వల్లే మానవ పరిణామ క్రమం గతిని మార్చిన ఆవిరి యంత్రం ఆవిష్కరణ సాధ్యమైంది .చెట్టు మీద కాయ భూమి మీదే ఎందుకు పడిందో కారణం వెతకడం వల్లే, భూమ్యాకర్షణ సిద్ధాంతం ఉద్భవించింది. చర్యకు స్పందన ఉ ంటుంది ఆ స్పందన కు ప్రతిచర్య వ్యతిరేక దిశలో ఉంటుంది.. అనే సూత్రాన్ని యంత్రాల మీద ప్రయోగించడం వల్లే విమానం, రాకెట్ దశ నుండి చంద్రయాన్ వరకు మానవుడు రాగలిగాడు. ఆకాశంలో కనిపించే చుక్కలు, వాటి చరిత్ర గురించి అన్వేషణ వలన ఖగోళదర్శిని ఆవిష్కృతమైంది. ప్రకృతి వైపరీత్యాలకు కారణం కనిపెట్టే పనిలో భాగంగానే వానలు, తుఫాన్లు, వరదలు, సునామీలు, భూకంపాలు.. ఒక్కటేమిటి అన్ని కారణాలను అన్వేషణ ద్వారానే పరిష్కారాలు కనుగొనబడ్డాయి.

**సమాజ పరిణామ క్రమంలో...**

వాన చినుకు చెట్ల ఆకుల క్రింద ఉంటే ఎందుకు తన మీద పడటం లేదో కారణం కనుగొనే ప్రక్రియలో చెట్ల ఆకునుండి గొడుగులు, స్థిర నివాసం, ఇండ్లు, వస్త్రాలు మానవుడు అమర్చుకున్నాడు. ప్రకృతిలో ఏర్పడే సంఘటనని పరిశీలించి, ప్రశ్నించుకుంటూ దాని **పరిష్కారానికి కారణాన్ని వెతకడం ప్రారంభించడం వల్లే మనిషి జంతువు నుండి వేరుపడ్డాడు.** నిటారుగా నిలబడ్డ వారిని మనిషి అని పేరు పెట్టుకొన్నాము. శ్రమ ద్వారానే ప్రతిదీ ఉత్పత్తి అవుతుంది అని, **డబ్బు కూడా శ్రమనుండే పుడుతుందని నిరూపించాడు.** (దీనిని ఇప్పటికీ నమ్మనివారు, నమ్మినా వాస్తవాన్ని చూడనిరాకరించేవారు ఉన్నారు). **ఏ వస్తువు ఒంటరిగా తయారు కాదని సమిష్టిగానే తయార వుతుందని** తెలుసు కున్నారు. రోగానికి కారణం వెతకడం వల్లే ఆ రోగాన్ని పరిష్కరించే మందులు, శస్త్ర చికిత్సలు వచ్చాయి. కరోనాకి కారణం కనుక్కోవడం ద్వారానే వ్యాక్సిన్లు వచ్చాయి. మానవ సమాజం పెద్ద విపత్తు నుంచి బయటపడింది.

**ఆధునిక కాలంలో...**

హేతువు స్థానం వెనుకబడిపోతుంది. సోషల్ మీడియాలో అశాస్త్రీయ అంశాలు ముందుకు వస్తున్నాయి. హేతువు... పరిశీలన... పరిశోధన... ఆవిష్కరణ... ప్రశ్న... అబ్బో ఈ ప్రక్రియ అంతా చేయడానికి ఓపిక లేకుండా పోయింది ..రెడీమేడ్ వస్తువు లాగా రెడీమేడ్ ఆలోచనలు ముందుకు వచ్చాయి. గతంలో హేతువు ద్వారా ఆవిష్కరించబడ్డ వాటికి ఏదో ఒక విశ్వాసం రుద్దే ప్రయత్నం ముందుకు వచ్చింది. హేతువు గురించి చెప్పే వారిని నేటి సమాజంలో బ్రతకలేని వారిగా చిత్రీకరించడం చేస్తున్నారు. చంద్రయాన్ ప్రయోగం, రేపు సూర్యుని మీద ప్రయోగం లేదా మరో సైన్స్ ప్రయోగం చుట్టూ రకరకాల విశ్వాసాలను, గతంలోనే మనకు ఇవన్నీ ఉన్నాయని చెప్పే ఒక పద్ధతిని చాపకింద నీరులా మెదడులోకి చొప్పిస్తున్నారు. హేతువుని సమాధి చేస్తున్నారు. డిస్కవరీ నేటి సమాజంలో నిరంతరం జరగాలి. ఓర్పు, ఓపిక, నిబద్ధత ఉంటే శాస్త్రీయతను ప్రచారం చేసి కారణం కోసం అన్వేషణ చేయడం కష్టమేమీ కాదు.

**ఇలా చేద్దామా.....**

పొయ్యి కింద మంట పెడితేనే బియ్యం అన్నంగా మారుతుంది. **నిరంతరం ఘర్షణ పడితేనే మార్పు వస్తుంది.** మారలేదని ఘర్షణ ఆగితే ఎప్పటికీ మారదు. ఒకవేళ ప్రకృతి సహజ సిద్ధంగా మారినా మనం ఆశించే మార్పు రాదు. ఎందుకని ప్రశ్న నుండి కారణాన్ని అన్వేషణ చేయడం వల్లే దోపిడీ చేసే పెట్టుబడిదారీ వ్యవస్థ స్థానంలో సమసమాజ భావన ఉద్భవిం చింది.. నమ్మకాల స్థానంలో మూఢనమ్మ కాలను సమాజం మీద రుద్దే ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాటాల వల్లనే, కొన్ని రాష్ట్రాలలో మూఢనమ్మకాల నిరోధక చట్టాలు వచ్చాయి. **కారణం కోసం వెతకటం, పరిశోధించడం, ప్రశ్నించడం మన జీవనంలో అంతర్భాగం కావాలి.** మన దగ్గర విద్యను అభ్యసించే వారికి కారణం అన్వేషించే పనిని అప్పగించితే భవిష్యత్తు సమాజానికి అద్భుత శాస్త్రీయ శక్తుల్ని అందించగలిగినవారవుతాం.

# ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న** : ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో ఇంటర్ డిఇడి మరియు పిఏటి అర్హతలతో ఎస్‌జిటిగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు 2016లో 12 సం॥ల సర్వీసు పూర్తి చేసారు. 12 సం॥ల స్కేలు పొందే అవకాశం ఉందా? ఆ సమయంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులు లేవు.

**– మహేష్,** అరకు

**జవాబు** : వుంది. జిఓ ఎంఎస్ నం.100 విద్య; తేదీ.30.07. 2023 మరియు మెమో ఆర్.సి.నం.28413/1260/ పి/03 డిటిఏ; తేదీ.09.09.2004 ప్రకారం డిగ్రీ బిఇడి అర్హత లేని ఉపాధ్యాయులు పిఏటి పాసైతే ఎస్‌పిపి–1 స్కేలు ఇవ్వబడుతుంది.

**ప్రశ్న** : రెండు కిడ్నీలు చెడిపోయి, వారానికి రెండుసార్లు డయాలసిస్ చేయించుకుంటున్న ఉపాధ్యాయునికి డయాలసిస్ రోజు ఓడి సౌకర్యం ఉందా? ఆరు నెలలు జీతంతో కూడిన సెలవు ఉందని అంటున్నారు. వాస్తమేనా?

**– బి.అర్జునరావు,** తూర్పుగోదావరి

**జవాబు** : మీకు అర్ధజీతపు సెలవు ఉన్నట్లయితే ఆ సెలవు కాలంలో పూర్తి జీతము చెల్లిస్తారు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు డిసెంబర్ 31 ఉదయం విధులలో చేరారు. అతనికి మొదటి ఇంక్రిమెంట్ ఎప్పటి నుండి ఇవ్వాలి?

**– రామకృష్ణ,** నెల్లూరు

**జవాబు** : నెలలో ఎప్పుడు చేరినా నెల మొదటి తేదీనే ఇంక్రిమెంట్ ఇవ్వాల్సి ఉంటుంది. అందువలన డిసెంబర్ 1వ తేదీ నుండే ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి.

**ప్రశ్న** : హిస్టెరెక్టమీ ఆపరేషన్ చేయించుకున్న మహిళా ఉపాధ్యాయునికి ఎన్ని రోజులు సెలవు మంజూరు చేస్తారు.

**– బి.రమణి,** కాకినాడ

**జవాబు** : జిఓ ఎంఎస్ నం.52; తేదీ.01.04.2011 ప్రకారం 45 రోజులకు మించకుండా సివిల్ సర్జన్ సలహా మేరకు మంజూరు చేస్తారు.

**ప్రశ్న** : ఒక ఉద్యోగి రిటైరైన పిదప 2 సం॥లలో మరణించినారు. అతని కుటుంబానకి పెన్షన్ ఎలా చెల్లిస్తారు.

**– పి.కృపాదాసు,** కడప

**జవాబు** : జిఓ ఎంఎస్ నం.2; తేదీ.17.01.2022 ప్రకారం ఉద్యోగి విరమణ చేసిన తర్వాత మరణిస్తే, మరణించిన తేదీ నుండి 7 సం॥లు లేదా అతను 67 సం॥ల వయస్సు నిండేవరకు (ఏది ముందైతే అంతవరకు) అతనికి వచ్చే పెన్షన్ చెల్లించబడుతుంది. తదుపరి చివరి వేతనంలో 30% కుటుంబ పెన్షన్‌గా చెల్లించబడుతుంది.

**ప్రశ్న** : ఒక ఉద్యోగి 5 రోజులు జీతనష్టపు సెలవు పెట్టారు. మధ్యలో రెండవ శనివారం ఆదివారం వచ్చాయి. ఆ రెండు రోజులను ఎలా పరిగణించాలి?

**– షేక్ అన్వర్,** అన్నమయ్య

**జవాబు** : జీతనష్టపు సెలవు మధ్య కాలంలో ప్రభుత్వ సెలవు వస్తే ఆ రోజులను కూడా జీత నష్టపు సెలవుగానే పరిగణించాలి.

**ప్రశ్న** : పెన్షన్ లెక్కించేటప్పుడు అదనపు విద్యార్హతల ఇంక్రిమెంట్లు ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్లు పరిగణనలోకి తీసుకోవటం లేదు. దానికి సంబంధించిన ఉత్తర్వులు ఉంటే తెలియజేయగలరు.

**– జె.వి.కె. నాయుడు,** చిత్తూరు

**జవాబు** : జిఓ ఎంఎస్ నం.177 ఆర్థిక; తేదీ.28.06.1988 ప్రకారం పెన్షన్ లెక్కింపుకు మూలవేతనం మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. అందువలన అదనపు విద్యార్హతల ఇంక్రిమెంట్లు కుటుంబ నియంత్రణ ప్రోత్సహక ఇంక్రిమెంటు పెన్షన్ లెక్కింపుకు పరిగణనలోకి తీసుకోరు.

**ప్రశ్న** : ముగ్గురు పిల్లలు ఉన్న వారికి చైల్డ్ కేర్ లీవ్ ఇవ్వవచ్చునా?

**– ఎల్.నాగమణి,** శ్రీకాకుళం

**జవాబు** : ఇవ్వవచ్చు. చైల్డ్ కేర్ లీవ్‌కు సంబంధించిన ఉత్తర్వులలో ఇద్దరు పిల్లలకు వాడుకోవచ్చు అని మాత్రమే ఉంది. ఎంతమంది పిల్లలు ఉండాలనే ప్రస్తావన లేదు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు 15 రోజులు కమ్యూటెడ్ సెలవు పెట్టుకుని ఉన్నారు. ఆ సెలవు మంజూరు చేసి సేవా పుస్తకంలో నమోదు చేయడం జరిగింది. ఇప్పుడు ఆఉపాధ్యాయుడు కమ్యూటెడ్ సెలవును అర్ధ జీతం సెలవుగా మార్చుమని దరఖాస్తు చేశారు. చేయవచ్చునా?

**– ఎస్.కృష్ణమూర్తి,** ఒంగోలు

**జవాబు** : ఆంధ్రప్రదేశ్ సెలవనిబంధనలు ప్రకారం ఒకసారి మంజూరు చేసిన సెలవును మార్పు చేయుటకు అవకాశం లేదు.

# సదస్సులు - సమావేశాలు

### ఏలూరు

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం యుటియఫ్ శ్రమిస్తుందని, విద్యార్థుల భవిష్యత్తు కోసం పాటుపడుతుందని, రాష్ట్ర సంఘం ఇచ్చిన అన్ని కర్తవ్యాలను మండల నాయకత్వం అమలు చేయాలని జిల్లా అధ్యక్షులు ముస్తఫా ఆలీ కోరారు.

యుటియఫ్ ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ముస్తఫా ఆలీ అధ్యక్షతన స్థానిక యుటియఫ్ కార్యాలయంలో జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.రవికుమార్ కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిఓ 117 వలన ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదు బాగా తగ్గిపోయిందన్నారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆగష్టు 12వ తేదీన ఉపాధ్యాయుల పరిష్కారం నిమిత్తం జరిగే 12 గంటల ధర్నాలో జిల్లా ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యవవర్గ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు యుటియఫ్ కార్యకర్తలు కృషి చేయాలని, ముఖ ఆధారిత హాజరు అమలులో వున్న లోపాలను సరిచేయాలని, లాగిన్ సర్వర్ స్పీడ్ పెంచాలని, నెట్‌వర్క్ ప్రాబ్లమ్స్ కూడా పరిగణలో తీసుకోవాలని, మూడు నెలలు కావస్తున్నా జీతాలు రాని, బదలీ కాబడిన ఉపాధ్యా యులకు వెంటనే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.

ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, కోశాధికారి జివి రంగమోహన్, కార్యదర్శులు శివ శంకరరావు పాల్గొన్నారు.

### నెల్లూరు

యుటియఫ్ జిల్లా కార్యాలయము నందు జిల్లా కార్యదర్శి వర్గ సమావేశము జిల్లా అధ్యక్షులు,వి.వి.శేషులు అధ్యక్షతన నిర్వహించ బడింది. ఈ సమావేశం ఉపాధ్యాయుల ఫేషియల్ హాజరు వేయడంలో సర్వరు, సిగ్నల్ ప్రాబ్లం వల్ల పడకపోతే ఉపాధ్యాయుడిని బాధ్యత చేయడం సరికాదని సమావేశం తీర్మానిచింది. రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి. చలపతి శర్మక్రింది అంశాలను ప్రతిపాదించారు.

### తిరుపతి

పాత పెన్షన్ సాధన కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు కోరారు. తిరుపతి పికె లేఔట్‌లోని కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జిజె రాజశేఖర్ అధ్యక్షతన ఆగష్టు 5న ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎస్ స్థానంలో జిపిఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని, పాత పెన్షన్ పునరుద్ధరించా ల్సిందేనని డిమాండ్ చేసారు.

జిల్లా ప్రధానకార్యదర్శి కె.ముత్యాలరెడ్డి మాట్లాడుతూ టీచర్లను బోధనకే పరిమితం చేయకుండా బోధనేతర కార్యక్రమాలు అప్పగిం చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సకాలంలో జీతాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. సహాధ్యక్షురాలు కె. శ్రీదేవి, గౌరవాధ్యక్షులు కె.శేఖర్, కోశాధికారి పి.రమేష్‌నాయుడు, డి.నిర్మల, కుమార స్వామి, ప్రభాకర్, శ్రీనివాసులు, మోహన్‌బాబు, శివకుమారి, పద్మజ, జయంతి పాల్గొన్నారు.

### కర్నూలు

**గోనెగండ్ల :** విద్యా వ్యవస్థను మార్పు చేసి విప్లవాత్మక మార్పులు తెస్తామని చెబుతున్న ప్రభుత్వ విధానాలు మాత్రం ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నాయని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప తెలిపారు. శనివారం గోనెగండ్లలోని లక్ష్మీపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు రామన్ ఆధ్వర్యంలో 'విద్యారంగ సవాళ్లు-దాని పర్యావసనాలు' అనే అంశంపై విద్యా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో విద్యావ్యవస్థనే నిర్వీర్యం చేస్తూ బడుగు, బలహీన వర్గాల పిల్లలను విద్యకు దూరం చేస్తోందన్నారు.

జిఓ 117ను అమలు చేసి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలలో విలీనం చేసి ప్రాథమిక పాఠశాలలు మూతపడేలా చేసిందని తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎంఇఒలు రామాంజనేయులు, నీలకంఠ హాజరయ్యారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహులు, నాయకులు చంద్రపాల్, గుమ్మల బాబు, అక్బర్, ఖాజన్న, నాగేశ్వరావు, రాముడు, నాయక్, పద్మ, నిర్మల, శ్యామల, జెరినా పాల్గొన్నారు.

# యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాలు

## శ్రీకాకుళం

### ఉపాధ్యాయ ఉద్యమ దిక్సూచి

ఉపాధ్యాయ ఉద్యమాలకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) దిక్సూచి అని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర అన్నారు. యుటిఎఫ్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో పతాకావిష్కరణ కార్యక్రమం జరిగింది.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అప్పారావు ఎస్.కిషోర్ కుమార్, సీనియర్ నాయకులు గొంటి గిరిధర్, ఎం.వాగ్దేవి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1974 ఆగస్టు పదో తేదీన యుటిఎఫ్ ఆవిర్భవించిందని తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు హెచ్.అన్నాజీరావు, జి.సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.ఉమాశంకర్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.రవికుమార్, నాయకులు పి.బాబూరావు, కె.వెంకటరావు, డి.రాము, జి.చిన్నారావు, ఎల్.కోదండరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం

విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఆగష్టు 10న 50వ యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటియఫ్ జెండాను యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.రమేష్ చంద్ర పట్నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జె.ఏ.వి.అర్.కే.ఈశ్వర రావు, రాష్ట్ర నాయకులు డి.రాము గారు, జిల్లా కార్యదర్శులు కే.ప్రసాద రావు,సి.హెచ్ .తిరుపతి నాయుడు, జి. రాజారావు, విజయనగరం టౌన్ నాయకులు వెంకటరావు, సూర్యనారాయణ, విజయనగరం రూరల్ నాయకులు పి.రామకృష్ణ, గంట్యాడ ప్రధానకార్యదర్శి జి.రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు నిర్మల పాల్గొన్నారు.

**వంగర :** 50వ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ హక్కుల సాధనకై యుటిఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహన్ రావు పునరుద్ఘాటించారు. ఆగష్టు 10న వంగర మండల శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. మండల శాఖ అధ్యక్షులు ఎం. ప్రసాద్ మాట్లాడుతూ అధ్యయనం -అధ్యాపనము -సామాజిక స్పృహ నినాదంతో యుటిఎఫ్ నిరంతర పోరాటం చేస్తూ ఉద్యోగ ఉ పాధ్యాయుల పక్షాన నిలుస్తుందని తెలియజేశారు. ఈ వేడుకల్లో మండల శాఖ గౌరవాధ్యక్షులు కె.భుజంగరావు, డివిజన్ బాధ్యులు పి.మురళి, ట్రెజరర్ బి.శ్రీనివాసరావు, కె. శ్రీనివాస రావు, బి. సింహాచలం, పి. గౌరీ శంకర్, టి.శ్రీను,బి. చంద్రమౌళి, పి. భాగ్యలక్ష్మి, రాజేంద్రప్రసాద్, వై. మురళి పాల్గొన్నారు.

**బొబ్బిలి :** విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉధృతం చేస్తామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయగౌరి అన్నారు. పట్టణంలో ఆగష్టు 10న యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంఘం జెండాను విజయగౌరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యారంగాన్ని నాశనం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయని విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానంతో విద్యారంగానికి తీవ్ర నష్టమని, దీన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్న కుమార్, కార్యదర్శి కేశవ రావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, అనంత్, కృష్ణదాస్, రమేష్, పాల్గొన్నారు.

**గరివిడి :** స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో గురువారం 50వ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పతాకాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్య శ్రీనివాసు ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రాథమిక విద్యారంగాన్ని పరిరక్షించాలని, బదిలీ అయి రెండు నెలలు అయినా ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేదని అన్నారు. వెంటనే జీతాలు చెల్లించాలని, సిపిఎస్‌ని రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మీసాల అప్పలనాయుడు, జిల్లా అకడమిక్ కమిటీ సభ్యులు బి. రాజశేఖర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మీసాల రవికుమార్, సూరి శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ

యుటిఎఫ్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా కాకినాడ యుటిఎఫ్ హెూమ్‌లో జిల్లా అధ్యక్షుడు నగేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో రాష్ట్ర కార్యదర్శి అన్నారాం మాట్లాడుతూ చెన్నుపాటి, అప్పారి వెంకటస్వామి వంటి నాయకులు సంఘం కోసం తమ జీవితాలను, జీతాలను త్యాగం చేశారని తెలిపారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఐ.ప్రసాదరావు మాట్లాడుతూ హక్కులు- బాధ్యతలు రెండు నేత్రాలుగా, అధ్యయనం-అధ్యాపనం-సామాజిక స్పృహ లక్ష్యాలతో యుటిఎఫ్ పని చేయడం వల్లనే రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా కొనసాగుతోందన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వర్మ, సత్తిరాజు, జిల్లా ప్రధానకార్యదర్శి చక్రవర్తి, జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**కరప :** కాకినాడ జిల్లా, కరప మండల శాఖ ఆధ్వర్యంలో యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా "జనావళి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న " వృద్ధుల అనాధ ఆశ్రమంలో" ఉన్న వృద్ధులకు ఉదయం అల్పాహారం, ఫ్రూట్స్, బిస్కెట్స్ పంపిణి చేయుట జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐ.ప్రసాదరావు, రాజబాబు, వెంకటరమణ, శ్రీనివాసరావు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం కరప యమ్ ఆర్ సి వద్ద యుటియఫ్ పతాక ఆవిష్కరణను యుటియఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఐ.ప్రసాదరావు ఆవిష్కరించారు.

## కోనసీమ

**ఆలమూరు :** ప్రభుత్వ పాలనలో ఉపాధ్యాయుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని పిడిఎఫ్ ఎంఎల్సి ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని యుటిఎఫ్ హోమ్ నందు 50వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షుడు అద్దరి శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్సి ఐవి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఐక్యపోరాటంతోనే సమస్యలు పరిష్కరించ బడతాయన్నారు. ప్రభుత్వం విధివిధానాల్లో చిత్తశుద్ధిలేదని అన్నారు. విద్యారంగం నిర్వీర్యం చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ సమూహమైన ఉద్యమసంఘంతో నడిస్తేనే పరిపూర్ణమైన అనుభవం వస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నేత కెవిఆర్.బాపూజీ, యుటిఎఫ్ నాయకులు వైవివి.రమణ, అడపా శ్రీనివాసరావు, పివివిజిఎస్ఎన్. మూర్తి, గౌరవ అధ్యక్షుడు జి.భాస్కర్రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు బి.లోకేష్, మహిళా అధ్యక్షురాలు సిహెచ్ ఎస్వి జి.శ్యామల, ప్రధాన కార్యదర్శి జె.మనోజ్ కుమార్,ట్రెజరర్ పివిఎస్.చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి

జిల్లాలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయాల వద్ద యుటిఎఫ్ పతాకావిష్కరణలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని యుటిఎఫ్ భవన్లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాల్లో జరుప తలపెట్టిన 12 గంటల సామూహిక నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, జిఒ 117ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ మాట్లాడుతూ జిఒ 117 వల్ల రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు పెరిగిపోయా యన్నారు. తరగతుల విలీనం, హేతుబద్ధీకరణతో ప్రభుత్వ విద్యా వ్యవస్థ తిరోగమనలో పయనిస్తుందని కనుక ప్రభుత్వం దీన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇవిఎస్ఆర్.ప్రసాద్, శ్రీమణి, ఐ.రాజేశ్వరి, సుధారాణి, రమేష్బాబు, రవిబాబు, ప్రకాశరావు, నరేష్ పాల్గొన్నారు.

**చాగల్లు :** మండల కేంద్రమైన చాగల్లు ఎంపీపీ అశోక్ నగర్, చాగల్లు పాఠశాలలో యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా యూటీఫ్ జెండాను ఉపా ధ్యాయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి.వికుమార్, పిల్లి శ్రీనివాసమూర్తి, జె.రాజశేఖర్, టి.నారాయణరావు, ఎస్కె.కరీం, జి.శ్రీ హరి, పి.రవివర్మ, పి.వి.నాగేశ్వరావు, ఎమ్.జి.ఎమ్ షరీఫ్, వై.నాగ రాజు, ఎస్.రాజేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి

**ఉంద్రాజవరం :** మండలంలో 50 వసంతాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూటీఎఫ్ పతాకాన్ని మండల అధ్యక్షులు కె.వెంకటరత్నం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ అధ్యక్షులు ఎస్.లక్ష్మీనారాయణ అసోసియేట్ అధ్యక్షులు ఎస్.తాతారెడ్డి, మహిళా సహాధ్యక్షులు ఎం.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తాడిపర్రు ఉన్నత పాఠశాల సెక్రటరీ ఎస్.కె. మీరా సాహెబ్ గారు,మోర్త నెంబర్ 2 పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ కార్యకర్త, ఉన్నత పాఠశాల సూర్యారావుపాలెం మరియు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.రామారావు, ముఖ్య అతిథిగా జిల్లా సహాధ్యక్షులు ఐ.రాంబాబు ప్రసంగించారు.

## పల్నాడు

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కార్యాలయం వద్ద జెండాను జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్కుమార్ ఆవిష్కరించారు. పిడుగురాళ్లలోని ప్రాంతీయ కార్యాలయం వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో నరసరావుపేటలో ఎం.మోహన్రావు, ఎ.భాగేశ్వరిదేవి, జె.వాల్యానాయక్, ఎం.సుందర్రావు, చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, వై.శ్రీనివాసరావు, మల్లికాబేగం, ఉషాసౌరిరాణి పాల్గొన్నారు. పిడుగురాళ్లలో జి.విజయ సారథి, ఖాసిం పీరా, జమాల్, జి.ప్రసాద్, సాంబశివరావు, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, పి.నాగేశ్వర రావు, ఎం.జాకబ్ పాల్గొన్నారు. మాచర్లలోని పెన్షనర్స్ హాలు వద్ద యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు గాలిబ్ ప్రసంగించారు. నాసర్రెడ్డి, శాంతాబాయి, జెవికెస్ ప్రసాద్, పి.రామారావు, నాగరాజు, కేశవరెడ్డి పాల్గొన్నారు. దాచే పల్లిలో యుటియఫ్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్కుమార్, నాయకులు ఎల్.వాసుదేవ్, మస్తాన్వలి, జి.శ్రీనివాసరావు, కె.మోజేష్, పి.రాజారావు, సాగర్బాబు పాల్గొన్నారు.

## ప్రకాశం

**శింగరాయకొండ :** శింగరాయకొండలోని దాచురి రామిరెడ్డి అనసూర్యమ్మ సిఐటియు, యుటిఎఫ్ కార్యాలయంలో ఆగష్టు యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయం వద్ద యుటిఎఫ్ జెండాను జిల్లా నాయకులు జె.కేశవరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకయ్య, కోటపాటి నారాయణ, ఎస్.సునీల్ కుమార్రెడ్డి, వై.రంగయ్య, టి.రామ్మూర్తి, జె.ప్రభాకర్, శ్రీధర్, పివి.సుబ్బారావు, ఆర్.అక్కయ్య, బాలకోటయ్య, సిహెచ్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య

**రాజంపేట :** ఉద్యమాలతోనే హక్కులు సాధించుకోవాలని యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బి.హరిప్రసాద్ తెలిపారు. యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రబల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ మైనేని వెంకటరత్నం, దాచూరి రామిరెడ్డి లాంటి సీనియర్ నాయకులు చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు ఉపాధ్యాయులు హక్కులు అనుభవిస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చంగల్ రాజు, జిల్లా కార్యదర్శి రమణయ్య, రాజంపేట మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కోశాధికారి శివయ్య, గౌరవ అధ్యక్షులు కవలకుంట్ల పాపయ్య, పెనగలూరు మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రావు, కే.వీరయ్య, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

**పీలేరు:** ఉపాధ్యాయులు, పాఠశాలలు, సామాజిక న్యాయం కోసం పాటుపడే సంఘం యుటిఎఫ్ అని సీనియర్ నాయకులు సదాశివరెడ్డి తెలిపారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పీలేరు డివిజన్ కార్యాలయం వద్ద నాయకులు యుటిఎఫ్ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

అన్నమయ్య జిల్లా నాయకులు శివారెడ్డి, అక్రం బాష, చంద్రశేఖర్, రమేష్ రెడ్డి, చంగల్ రాయులు, మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పీలేరు, కె.వి పల్లి, రొంపిచర్ల, పులిచర్ల, ఎర్రావారి పాలెం, చిన్నగొట్టిగల్లు మండలాల యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## కడప

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ 49 వసంతాలు పూర్తిచేసుకుని 50వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా కడప యుటిఎఫ్ భవన్ నందు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా జండా ఆవిష్కరణ చేశారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ విద్యారంగా ఉపాధ్యాయ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నదని, సంఘం ఆవిర్భావం నుండి నేటి వరకు ఎందరో నాయకులు ఎన్నో పోరాటాలు చేసి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్ పాలెం మహేష్ బాబు ట్రెజరర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు

50వ యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవమును కర్నూలు నగరములో నిర్వహించారు.రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుచూ "హక్కులుబాధ్యతలు మనకు సమానమని,అధ్యయనం అధ్యాపనం, సామాజిక స్పృహతో మనం పని చేస్తున్నామని,ఉపాధ్యాయులకు నిరంతరం సేవలందిస్తూ, సామాజిక స్పృహతో మేటి సంఘంగా నిలిచిందన్నారు. ఈ పతాకావిష్కరణకు ఏ.ఎం.డి.రఫిక్, ఎ.టి. తిమ్మన్న, మద్దులేటి, రిటైర్డ్ హెచ్.ఎం., జిల్లా ప్రధాకార్యదర్శి ఎస్.ఎం.జయరాజు తదితరులు హాజరైనారు.

## కర్నూలు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి జయరాజు, జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్ అన్నారు. కర్నూలుకు వచ్చిన విద్యా శాఖ జెడి సర్వీసెస్‌కు యుటియఫ్ ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించింది.

బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల జీతాల సమస్యలు పరిష్కరించాలన్నారు. యుటియఫ్ ఆర్థిక కార్యదర్శి హేమంత్ కుమార్, గౌరవాధ్యక్షుడు మారెప్ప, జిల్లా కార్యదర్శి నవీన్ పాటీ, జిల్లా నాయకులు హనుమంతు పాల్గొన్నారు.

**ఎమ్మిగనూరు డివిజన్:** యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు ప్రాంతీయకార్యాలయం దగ్గర యుటిఎఫ్ జెండావిష్కరణ పూర్వ జిల్లా కార్యదర్శి భాస్కర్ బాబు చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి యన్.నాగమణి జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప, జిల్లా కార్యదర్శి యస్.దావీదు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు దేవపాల్, నరసింహులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లారినాగరాజు,సీనియర్ నాయకులు మల్లారి భీమేష్,రాఘవేంద్ర,జ్ఞానప్రకాష్, శాంతిరాజు మరియు నందవరం, గోనెగండ్ల, ఎమ్మిగనూరు (రూ&అర్బన్), పెద్దకడుబూర్, మంత్రాలయం, కోసిగి మండలాల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతపురం

**పెనుగొండ :** యుటియఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలో యుటిఎఫ్ జెండాను గురువారం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, నాయకులు రమేష్, తదితరులు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీంద్ర నాథ్, నరేష్, కృష్ణ నాయక్, రామకఅష్ట నాయక్, ఎం.కె.నబి, ఉపేంద్ర, అదిజినేష్, రామాంజినేయులు, నాగేంద్ర, వలి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రచయితలకు ఆహ్వానం

సృజనాత్మకత, అభ్యుదయ భావజాలం కల్గిన రచనలను ఐక్య ఉపాధ్యాయ పాఠకులకు అందించాలనే లక్ష్యంతో కథలు, వ్యాసాలు, కవితలు పంపవలసిందిగా రచయితలను ఆహ్వాని స్తున్నాము. సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబించే ఏ అంశానైనా వస్తువుగా తీసుకుని రచనలు పంపండి.

అనుకరణ, అనువాదం కాకుండా స్వీయ రచన అయి వుండాలి. హామీ పత్రం జతపరచండి. ప్రచురనార్హమైన రచనలను సమయానుకూలంగా "ఐక్యఉపాధ్యాయ"లో ప్రచురిస్తాము. రచనతోపాటు రచయిత ఫోటో, చిరునామా, ఫోన్ నంబర్ పంపండి. **– సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

**మెయిల్ :** ikyopadhyaya1975@gmail.com

# నిరసన ప్రదర్శనలు

**శ్రీకాకుళం**

### ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి
### జిల్లా విద్యాశాఖ కార్యాలయము వద్ద నిరసన

బదిలీలు, ప్రమోషన్స్ పూర్తయి రెండు నెలలు పూర్తి కావస్తున్న బదిలీలకు గురైన ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో జీతాలు చెల్లించుకపోవడం పట్ల యుటిఎఫ్ జిల్లా కమిటీ తీవ్ర నిరసన తెలియజేస్తుందని, వెంటనే జీతాలు చెల్లించాలని శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖ కార్యాలయం నిరసన కార్యక్రమం ఆగష్టు 4న జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర మాట్లాడుతూ జూన్ 12 నాటికి బదిలీలు, జూన్ 25 నాటికి వివిధ కేడర్ల ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తయిన క్యాడర్ అప్డేట్ చేస్తున్నామనే పేరుతో ఇంతవరకు జీతాలు చెల్లించకపోవడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.బదిలీల ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించామని చెప్పిన విద్యాశాఖ జీతాలు సకాలంలో చెల్లించడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు.

ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి అప్పారావు, ఎస్ కిషోర్ కుమార్, గౌరవ అధ్యక్షులు కే.వైకుంఠరావు, జిల్లా కోశాధికారి బి శ్రీరామ మూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. దమయంతి, సీనియర్ నాయకులు పి. ధర్మారావు, యు.అప్పలసూర్యనారాయణ, పి. బాబురావు, పాపారావు, జిల్లా నాయకులు కే వెంకట్రావు, ఎల్ కోదండరామయ్య, ఆర్ త్రినాధ రావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

**పార్వతీపురం**

### పెండింగ్ జీతాలు చెల్లించాలని ఖాళీ పేట్లతో నిరసన

జీతాలు చెల్లించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యాన ఆగష్టు 4న డిఇఒ కార్యాలయం వద్ద ఖాళీ ప్లేట్లతో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.మురళీ మోహన్‌రావు మాట్లాడుతూ మూడు నెలలుగా జీతాలు చెల్లించక పోవడం దుర్మార్గమన్నారు. జీతాలపైనే ఆధారపడుతున్న ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి.రమేష్ మాట్లాడుతూ రెండు రోజుల్లోగా జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు వి.జ్యోతి, కె.బాస్కర్‌రావు, మురళి, పి.వెంకటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

**విజయనగరం**

### పెండింగ్ జీతాలు చెల్లించాలని ధర్నా

జూన్‌లో బదిలీలు, ఉద్యోగోన్నతులు పొందిన ఉపాధ్యాయు లకు, హెచ్ఎంలకు రెండు నెలల పెండింగ్‌జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆగష్టు 4న డిఇఒ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు ధర్నా చేశారు. ఈసందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్ చంద్ర పట్నాయక్ మాట్లాడుతూ రెండు నెలలుగా జీతాలు లేక ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బదిలీల ద్వారా ఉత్పన్నమయ్యే జీతాల సమస్య తెలిసికూడా అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం ఉపాధ్యాయులను అనేక ఇక్కట్లకు గురిచేసిందన్నారు. తక్షణమే బదిలీ ఉపాధ్యాయులు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఇఒకు వినతి అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డి.రాము, కె.శ్రీనివాసరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు సత్య శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు పి.త్రినాథ్, కె.ప్రసాదరావు, పి.వాసుదేవరావు, తిరుపతి నాయుడు, జి. రాజారావు, ఎ. శంకర రావు, ట్రైబల్ వెల్ఫేర్ కన్వీనర్ కృపానంద్, సిపిఎస్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ పి.రాంప్రసాద్ పాల్గొన్నారు.

**బొబ్బిలి :** స్థానిక ఉప విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యాన జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయగౌరి మాట్లాడారు. విద్యా శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. కేడర్ స్ట్రెంత్ ఇంతవరకు తేల్చలేదని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. సాంకేతికతను వినియోగించిన అధికారులు ఒక్క రోజులో రిపోర్ట్ లు తెప్పించుకోగలరని, కానీ కావాలనే ఉపాధ్యాయుల పై కక్ష సాధింపు ధోరణిలో వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రసన్నకుమార్, కేశవరావు, స్వామి నాయుడు, శ్రీనివాస్, సత్యన్నారాయణ, రమేష్, సుధాకర్, శంకరరావు,అనంతరావు, కృష్ణదాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం**

### నల్ల బ్యాడ్జీలతో నిరసన

బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల జీతాల విడుద లతో జాప్యం లేకుండా వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేసారు. ఆగష్టు 4న డిఇఓ కార్యాలయంలో డిప్యూటీ డిఇఓ గౌరీ శంకర్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల జీతాల విడుదలలో ప్రభుత్వం రెండు నెలలు జాప్యం చేయడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి జూన్, జూలై నెలల వేతనాలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వారు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు, నాయకులు కె.రాంబాబు, చుక్కా సత్యం, రియాజ్, ప్రసాద్, నూక రాజు, రిజ్వాన్, జగన్, శేఖర్ పాల్గొన్నారు.

**అనకాపల్లి**

### బదిలీ అయిన టీచర్లకు జీతాలు చెల్లించాలని ధర్నా

బదిలీల ప్రక్రియ పూర్తయి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ కొత్త స్థానాల్లో చేరిన ఉపాధ్యాయులకు జీతాలు అందక పోవడం అన్యాయమని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బారు అన్నారు. స్థానిక డిఇఓ కార్యాలయం ఎదుట ఆగష్టు 4న జరిగిన నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ట్రాన్స్‌ఫర్ పొందిన ఉపాధ్యాయులను ఖజానా వెబ్ సైట్ లో ఆయా పాఠశాలల్లో ఉన్న ప్రస్తుత కేడర్ స్ట్రెంత్‌లో చేర్చాల్సి ఉందన్నారు. ఇందుకు ఉమ్మడి విశాఖ జిల్లా డీటీవో నుంచి మూడు జిల్లాల ఖజానా అధికారులకు కొత్త కేడర్ స్ట్రెంత్ వివరాలు లేఖ ద్వారా పంపినప్పటికీ, ఇంకా రాష్ట్ర స్థాయిలో డిటిఎ వద్ద ఈ ప్రక్రియ పెండింగ్లో ఉండడం శోచనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎల్లయ్యబాబు, సీనియర్ నాయకులు చిట్టయ్య, కామరాజు, శ్రీకాంత్, బాలరాజు, శంకర్, మామిడి అరుణ,రవి పాల్గొన్నారు.

**అల్లూరి సీతారామరాజు**

### యుటిఎఫ్ ఆధ్వర్యాన ధర్నా

జిల్లాలో ఈ ఏడాది బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతభత్యాల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో పాడేరులోని డీఈఓ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బదిలీలు జరిగి సుమారుగా రెండు నెలలు గడిచినా ఉపాధ్యాయులకు ప్రభుత్వం సకాలంలో జీత భత్యాలు చెల్లించడంలో విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ ఏడాది బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతభత్యాల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సి.హెచ్ నాగేశ్వరరావు, యం.ధర్మారావు, కె.రఘునాథ్, ఎస్.గంగాధర్, పి.లింగన్న, కె.రాజు పాల్గొన్నారు.

**కాకినాడ**

### ఉపాధ్యాయుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

యుటియఫ్ ఆధ్వర్యంలో రీ–అపార్షన్ ఉపాధ్యాయులకు రెండు నెలల పెండింగ్ జీతాలను చెల్లించాలని కోరుతూ కాకినాడ డిఇఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల నిరసన చేసారు. ఆగస్టు 4న యుటియఫ్ ఆధ్వర్యంలో కాకినాడ డిఇఓ కార్యాలయం వద్ద యుటియఫ్ అధ్యక్షులు కె.వి.వి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన తెలియజేసారు.

ఈ నిరసనను ఉద్దేశించి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాము మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు ఇవ్వకుండా మానసికంగా ప్రభుత్వం వేధిస్తున్నదని తెలిపారు. ఇప్పటికైనా జీతాలు వెంటనే చెల్లించాలని లేని పక్షంలో రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.రవిచక్రవర్తి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పిఆర్‌సి కాలంలో జీతాల బిల్ ట్రజరీలో చేయ కుండానే జీతాలు క్రెడిట్ చేసిందదని, ఇప్పుడు కావాలని ఉపా ధ్యాయుల జీతాలు ఇవ్వకుండా రెండు నెలలుగా తాత్సారం చేస్తున్నదని తెలిపారు.

ఈ నిరసన ప్రదర్శనలో జిల్లా కోశాధికారి పి.వి.ఎస్.గనేశ్వరరావు జిల్లా సహాధ్యక్షురాలు బి.నాగమణి, జిల్లా కార్యదర్శులు సిహెచ్. సూరిబాబు, కె.పెద్దిరాజు, జి.నాగరాజు, వి.మహేష్, టి.సీతా రామయ్య, పి.గిరిధర్, గోపాలరావు, అన్ని మండలాల యుటియఫ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

### వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గం

రాష్ట్రంలో ఉద్యోగోన్నతి పొందిన వేలాది ఉపాధ్యాయులకు రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి అన్నారు. వేతనాలు చెల్లించాలంటూ ఆగష్టు 4న డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. డిఇఒ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు బైఠాయించి నిరసన తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్, ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ మాట్లాడారు. ప్రభుత్వ యంత్రాంగం వద్ద ఉపాధ్యాయులు సమాచారం అంతా సమగ్రంగా ఉన్నప్పటికీ ఉద్దేశ పూర్వకంగానే వేతనాలు నిలిపేసి గందరగోళం సృష్టించారన్నారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి ఇవివిఎస్ఆర్.ప్రసాద్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలని, లేకుంటే భవిష్యత్తులో భారీ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. అసోసియేట్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్దేశ పూరకంగా ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేస్తోం దన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ఇ.శ్రీమణి, రమేష్, రవిబాబు, రవి, ఎం.శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. కార్యవర్గ సభ్యులు చిలుకూరి శ్రీనివాసరావు, ఐడి రాజేశ్వరి, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ అనిత తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి**

### ఉపాధ్యాయులకు జీతాలివ్వాలి

బదిలీలు, ఉద్యోగోన్నతుల అనంతరం వచ్చిన సాంకేతిక సమస్య లతో ఉమ్మడి జిల్లాలో సుమారు 2000మంది ఉపాధ్యాయులకు రెండు నెలలుగా వేతనాలు నిలిచిపోయాయని, తక్షణం వారికి జీతాలు అందించాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పిఎస్ విజయరామరాజు, ఎకెవి రామభద్రం అన్నారు. ఉపాధ్యాయు ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేసారు. అనంతరం డిఇఓకు వినతి పత్రం అందజేసారు.

ఈ కార్యక్రమంలో సహాధ్యక్షురాలు శ్రీదేవి, అధ్యక్షులు మార్కం దేయులు, కోశాధికారి పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు సాయిరాం, జయకుమార్, ఏసుబాబు, ప్రసాద్, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఏలూరు**

### ఉపాధ్యాయులకు జీతాలివ్వాలి

బదిలీలై జీతాలు రాని ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆగష్టు 4న యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రెండు నెలల క్రితం ప్రభుత్వం నిర్వహించిన బదిలీల కౌన్సెలింగ్ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది ఉపాధ్యాయులకు ఇప్పటికీ జీతాలు చెల్లించకపోవడం విద్యాశాఖ వైఫల్యమని యుటిఎఫ్ నాయకులు అన్నారు.

ఈ నిరసనలో రాష్ట్ర కార్యదర్శి బి.సుభాషిణి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముస్తఫా ఆలీ, రవికుమార్, జిల్లా కోశాధికారి జివి.రంగమోహన్, ఆడిట్ కన్వీనర్ మోహన్‌రావు, జిల్లా కార్యదర్శులు సుధారాణి, రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్**

### బదిలీలు చేసి జీతాలు మరచినారు

జూన్ 12 నాటికి బదిలీల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసామని గొప్పలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం, బదిలీలు ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకి రెండు నెలలు పూర్తికావస్తున్న ఇంతవరకు జీతాలు చెల్లించకపోవటానికి తీవ్రంగా ఖండిస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు అన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్ మాట్లాడుతూ బదిలీల సందర్భంగా రకరకాల గ్రీవెన్స్ వస్తే వాటిని ఇప్పటికీ పరిష్క రించలేదని అలాంటి ఉపాధ్యాయుల జీతాలు కూడా చెల్లించలేదని, ఇంత నిర్లక్ష్యంగా విద్యాశాఖ వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మని తెలియజేశారు.

ఈ కార్యక్రమం సందర్భంగా హాజరైన ఉపాధ్యాయులందరూ మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్. జిల్లా శాఖసహాధ్యక్షులు కృష్ణయ్య, కోశాధికారి, ఎం వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శులు రెడ్ స్టార్, రత్నాకమల్, పులి శ్రీనివాసరావు, ఎం. శ్రీనివాసరావు, తదితరులు 96మంది ఉపా ధ్యాయులు పాల్గొని నిరసన తెలియచేసారు.

**కృష్ణా**

### ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలి

బదిలీలు, ప్రమోషన్స్ పూర్తయి రెండు నెలలు పూర్తికావస్తున్నా బదిలీలకు గురైన ఉపాధ్యాయులకు పూర్తి స్థాయిలో జీతాలు చెల్లించ కపోవడాన్ని నిరసిస్తూ యుటియఫ్ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆగష్టు 4న జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వ రరావు మాట్లాడుతూ జూన్ 12 నాటికి బదిలీలు, జూన్ 25 నాటికి వివిధ క్యాడర్ల ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తయినా, క్యాడర్ స్ట్రెంత్ అప్‌డేట్ చేస్తున్నామనే పేరుతో ఇంతవరకు జీతాలు చెల్లించకపోవడం పట్ల ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జె.లెనిన్ బాబు మాట్లాడుతూ 12 వందల మందికి గత రెండు నెలలుగా వేతనాలు రాకా అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉపాధ్యాయుల విధులపై డిజిటల్ టెక్నాలజీతో పరిశీలిస్తున్న విద్యాశాఖ రాష్ట్ర ఉన్నతాధికారి మరి ఉపాధ్యాయుల పెండింగ్ వేతనాలు చెల్లించడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.కనకరావు, గౌరవాధ్యక్షులు ఎన్.ప్రభాకరరావు, సహాధ్యక్షురాలు జె.జాన్సీ, జిల్లా కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వరరావు, అబ్దుల్ హబీబ్, టి.గంగరాజు, టి.నాగేశ్వర రావు, జిల్లా ఆడిట్ కన్వీనర్ ఎల్.నరేంద్ర, సీనియర్ నాయకులు టి.వి.రఘుకాంత్, మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం విద్యాశాఖ సహాయ సంచాలకులు అజీజ్‌కు వినతి పత్రం అందజేసారు.

**గుంటూరు**

### ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

ప్రమోషన్లు, బదిలీలు పొందిన ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతు యుటిఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాల ఎదుట ఆగష్టు 4న ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం గుంటూరు డిఇఒ పి.శైలజకు వినతిపత్రం అందచేశారు. గుంటూరు ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎఎన్.కుసుమకుమారి మాట్లాడుతూ జూన్‌లో జిల్లాలో వేల మంది ఉపాధ్యాయులు ప్రమోషన్లు, బదిలీలు పొంది కొత్త స్థానాలకు వెళ్లారని, అయితే రెండు నెలలు గడుస్తున్నా వారికి జీతాల చెల్లించలేదని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్, సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎమ్‌డి.దౌలా, జిల్లా కార్యదర్శి సిహెచ్.ఆదినారాయణ, ఎమ్‌డి. షకీలాబేగం, కె.సాంబశివరావు, ఎం.గోవిందు, జి.వెంకటేశ్వర రావు, రంగారావు, శ్రీను పాల్గొన్నారు.

**పల్నాడు**

పల్నాడు జిల్లా నరసరావుపేటలో డిఇఓ కార్యాలయం వద్ద ఆగష్టు 4న నిరసన ప్రదర్శన జరిగింది. ధర్నాలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారధి మాట్లాడుతూ నిర్దేశించిన అన్ని పనులను సకాలంలో పూర్తి చేస్తున్నా ఉపాధ్యా యులపై ప్రభుత్వం, విద్యా శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని విమర్శించారు. క్యాడర్ స్ట్రెంత్ అప్డేట్ చేస్తున్నామనే నెపంతో జీతాలను కావాలనే ఆలస్యం చేయటం కక్షపూరిత వైఖరన్నారు.

ఈ నిరసనలో జిల్లా సహాధ్యక్షులు ఎం.మోహన్‌రావు, ఎ.భాగ్య శ్రీదేవి, కోశాధికారి జె.వాల్యానాయక్, గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు శౌరి రాణి, కె.తిరుపతిస్వామి, జి.వెంకటేశ్వర్లు, కాంతారావు, జమాల్, అరుణ్ కుమార్, సుందర్‌రావు పాల్గొన్నారు.

**నెల్లూరు**

### ఉపాధ్యాయులకు వేతనాలు అందజేయాలి

రాష్ట్రంలో ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించి రెండు నెలలు దాటిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించడంలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా యుటియఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు వివి శేషులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు జరిగి రెండు నెలలు పూర్తయిన వారికి జీతాలు చెల్లించక పోవడం విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి చలపతి శర్మ మాట్లాడుతూ ఎం.టి.ఎస్. ఉపాధ్యాయులు ఉద్యోగం పొందినప్పటి నుండి నేటి వరకు మూడు నెలల జీతాలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఏ మురళీధర్ రావు, జిల్లా గౌరవాధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వి.అచ్చయ్య, ఏ.విజయ్‌కుమారి, జిల్లా కార్యదర్శులు కె.నాగిరెడ్డి, సురేంద్రబాబు, ఎస్.కె.ఖాజావలి, జి.దయాకర్, శ్రావణ్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్సు కె.తులసి రాంబాబు, వి.రమాదేవి, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పలువురు యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**తిరుపతి**

యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు తిరుపతి యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన తిరుపతి సబ్ కలెక్టర్ (ఆర్డిఓ) కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే ముత్యాల రెడ్డి మాట్లాడుతూ బదిలీలు మరియు పదోన్నతులు పొందిన అనేకమంది ఉపాధ్యాయులకు రెండు నెలలు కాలం గడుస్తున్నా, నేటికీ జీతాలు అందని పరిస్థితి నెలకొని ఉన్నది.విద్యాశాఖ పట్ల, ఉపాధ్యాయుల పట్ల చాలా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురిచేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ తక్షణమే జీతాల సమస్యను పరిష్కరించి ఉపాధ్యాయులకు వేతనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కే ముత్యాల రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల జిల్లా సహాధ్యక్షులు సూర్యప్రకాష్ శ్రీదేవి కోశాధికారి పత్తిపాటి రమేష్ నాయుడు జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య శ్రీనివాసులు బండి మధుసూదన రెడ్డి సురేష్ శేఖర్ వెంకటకృష్ణ ఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అన్నమయ్య**

### జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం తగదు

బదిలీలు, ప్రమోషన్లు పొందిన, అప్ గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలలకు డిడిఒ కేటాయించని కారణంగా ఉపాధ్యాయుల జీతాల చెల్లింపు ప్రక్రియలో విద్యా శాఖ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్, షేక్ జాబీర్ తెలిపారు. ఆగష్టు 4న డిఇఒ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణిని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శిలు భాస్కర్‌రెడ్డి, దావుద్దీన్, రమణమూర్తి, శ్రీధర్‌రెడ్డి, సురేంద్ర రెడ్డి,మండలాల నాయకులు రాజారమేష్, అల్లూరు మస్తాన్, శంకర్, ప్రసాద్, హాఫీజుల్లా, శ్యాంసుందర్, రఫీ, ఇమ్రాన్, రియాజ్, రియాజ్, వెంకటరమణ, ఫయాజ్ చాంద్ భాషా, జగదీష్, రాజబాబు అంజాద్‌బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కడప**

బదిలీలు,పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఇవోలు, పిజిటిల జీతాల చెల్లింపులో విద్యాశాఖ నిర్లక్ష్య వైఖరి తగదని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాదన విజయకుమార్, పాళెం మహేష్ బాబు, పి.రమణారెడ్డి జి.వెంకట సుబ్బయ్య, జి.వెంకటసుబ్బారెడ్డి, హరికొండయ్యలు పేర్కొన్నారు. ఆగష్టు 4న కడప మహావీర్ సర్కిల్ నుండి డిఇవో ఆఫీస్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. తదనంతరం కలెక్టరేట్ దగ్గర చేపట్టిన నిరసన ప్రదర్శనలో వారు మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం కొత్తపుంతలు తొక్కుతున్న నేటి కాలంలో కూడా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తయి రెండు నెలలు కావస్తున్నప్పటికీ కేడర్ స్ట్రెంత్ అప్డేట్ ప్రక్రియ ఇప్పటికీ పూర్తికాకపోవడం విద్యాశాఖ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. చిన్న చిన్న కారణాలకు ఉపాధ్యాయులను బాధ్యులుగా చేస్తూ,చర్యలు తీసుకుంటున్న విద్యాశాఖ ఉన్నతాధికారులు వేల మంది ఉపాధ్యాయులకు సంబంధించిన జీతాల విషయంలో మాత్రం స్పందించకపోవడం అన్యాయమన్నారు.

అనంతరం ఉపాధ్యాయ సంఘాల నాయకులు జిల్లా కలెక్టరేట్ పరిపాలనాధికారి విజయకుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు మల్లు రఘునాథరెడ్డి,గురుకుమార్,వంశీ కృష్ణ,ఇలియాస్ భాష, రవికుమార్, నరసింహారావు,సివి.రమణ,ఏజాస్ అహ్మద్,ప్రభాకర్, రమేష్ యాదవ్, పి.చంద్రశేఖర్, సంగమేశ్వరరెడ్డి, శివారెడ్డి, గంగన్న ప్రకాష్, గోపీనాథ్ సూర్యకుమార్ సుబ్బారెడ్డి, బాబు, కరిముల్లా,మజ్జారి చెన్నకేశవులు, జావిద్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నంద్యాల**

బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ పూర్తి అయి రెండు నెలలు కావస్తున్నా ఇంత వరకు జీతాలు చెల్లించకపోవడం దారుణమని, ఇది రాష్ట్ర విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరే అని యుటిఎఫ్

జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, రామ్ మోహన్‌లు విమర్శించారు. ఆగష్టు 4న డిఇఒ కార్యాలయం ముందు యుటిఎఫ్ అధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాడర్ స్ట్రెంత్ అప్డేషన్ పెరుతో, అర్థిక శాఖ అనుమతి పేరుతో జూన్, జూలై నెలలు జీతాలు చెల్లించలేదని విమర్శించారు. బదిలీలు, ప్రమోషన్‌లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని ఒక వైపు అధికారులు గొప్పగా చెపుతున్నారని, రెండో వైపు జీతాల చెల్లింపులో పూర్తి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు పిసి హెచ్. బాలస్వామి, కె.రామ కృష్ణుడు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.ఐజయ్య, సీనియర్ నాయకులు బి.రామ పుల్లారెడ్డి, పి.గోపాల్, జి.మొహమ్మద్ హుస్సేన్, నాయకులు పాల్గొన్నారు.

**కర్నూలు**

రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిల్లాలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట జూలై 13న నిరసన కార్యక్రమం జరిగింది. అక్రమ బదిలీలు రద్దుచేయాలని, బదిలీలపై వెళ్ళిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే చర్యలు చేట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప, ప్రధానకార్యదర్శి ఎస్.ఎం. జయరాజు, జిల్లా సహాధ్యక్షులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయము ఎదుట నిరసన ధర్నా ఆగష్టు 4న నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప అధ్యక్షత వహించారు. "ఇంతవరకు బదిలీలు, ప్రమోషన్లు, రేషనలైజేషన్ పై వెళ్ళిన వారికి జీతాలు ఇంతవరకు చెల్లించకపోవడం బాధకర మన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.ఎం.జయరాజు మాట్లాడుచూ కెడర్ స్ట్రెంత్ అప్ డేషన్ పేరుతో ప్రభుత్వము కాలయాపన చేసిందని, ఇప్పటికైనా జీతాల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్, కోశాధికారి హేమంత్ కుమార్, జిల్లా గౌరవాధ్యక్షుడు మారెప్ప, జిల్లా కార్యదర్శులు నవీన్ పాటి, ఇబ్రహీం, వెంకటేశ్, ఖాశీం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం**

టీచర్లను మానసిక వేధింపులకు గురిచేస్తున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌ను ప్రభుత్వం కట్టడి చేయాలని యుటియఫ్ నాయకులు డిమాండ్ చేసారు. యుటియఫ్ నాయకులు ఆగష్టు 4న డిఇఓ ఆఫీస్ వద్ద ఆందోళన చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2023 జూన్‌లో బదిలీలు, ప్రమోషన్లు పొందిన టీచర్లకు వెంటనే పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లింగమయ్య, ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, గౌరవాధ్యక్షులు రమణయ్య, సత్యసాయి జిల్లా ప్రధానకార్యదర్శి నాగేంద్ర, ఇతర నాయకులు రామప్ప, సరళ, హనుమంతరెడ్డి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కనపడని విజేత

**- యర్రాబత్తిన మునీంద్ర,** నెల్లూరు జిల్లా

అమాయకత్వపు అలమరలో జ్ఞానం ప్రవహిస్తున్న
మెదడు పుస్తకాలను పేర్చి వివేకపు ఈత నేర్పి
శిశువుల ఎదుగుదలే గురుదక్షిణగా స్వీకరించి
విజ్ఞాన సంద్రాన్ని దాటించే మహర్షి గురువు..
శిష్యుల మది భువి నుంచి దివికేగేలా
చదువుని నోరూరే ఆవకాయగా మార్చి
జీవితమనే విందు భోజనాన్ని
కౌమారమందే తినిపించే మాతృమూర్తి గురువు..
అవసరాల వారధులపై తనా మనా భేదమెరుగక నడుస్తున్న
నేటి లోకాన్ని నిజాయితీ పట్టాలపై
దారితప్పనీయక నవ భారతాన్ని నవ్యంగా మలచగల
ఏకైక సజీవ వనరు గురువు...
పొత్తము బెత్తము చేత బూనాల్సిన గురువు
గణన యంత్రాలు నూతన తంత్రాలను
ఆయుధాలుగా జేసి సమసమాజ స్థాపనే ధ్యేయంగా
తన పనిలో తాను లీనమై సేవ చేస్తున్నా
వినీలాకాశంలో దూరపు చుక్కని చేసింది నేటి సమాజం...
ప్రతి విజేత కష్టం వెనక కనపడని విజేత గురువై
చీకటి మాటున మగ్గినా
శిష్యుల విజయగర్వంలో లీనమై
చిరు మందహాసం చిందిస్తుంటాడు.!

xxx

## ఉపాధ్యాయులకు ఆహ్వానం

పాఠశాలలో బోధన ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం. ఆ బోధన ఎంత సులువుగా ఉంటే విద్యార్థులు అంత తేలికగా అర్థం చేసుకో గలుగుతారు. అందువలన పాఠ్యాంశములలోని అంశాలను ఎంత సులువుగా బోధించవచ్చునో వివరిస్తూ వ్రాయగలిగే ఉపాధ్యాయులకు ఇదే మా ఆహ్వానం.

ఏదైనా ఒక పాఠ్యాంశాన్ని తీసుకొని (సబ్జెక్ట్ ఏదైనాసరే) దానిని సులభంగా విద్యార్థులకు ఎలా బోధించవచ్చునో చిత్రపటాలతో సహా వివరించండి. మీరు పంపే పాఠ్యాంశం రెండు పేజీలకు మించరాదు.

మీరు పంపే పాఠ్యాంశాలు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండిన పక్షంలో ఐక్యఉపాధ్యాయ పత్రికలో ప్రచురిస్తాం.

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

**మెయిల్ :** ikyopadhyaya1975@gmail.com

# ప్రభుత్వ ఉత్తర్వులు

**ప్రీహైస్కూల్, హైస్కూల్, హైస్కూల్ ప్లస్‌లలో సబ్జెక్టు టీచర్ సర్దుబాటు ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

School Education - Ensuring of subject teachers in the Pre-High School, High Schools & High School Plus and the required number of teachers in Foundational Schools, Foundational School Plus - The Andhra Pradesh Teachers (Regulation of transfers) Rules - Orders issued - Continuation - Orders - Issued.

**SCHOOL EDUCATION (Services-II) DEPARTMENT**

**G.O.Ms.No.69** **Dated:08.08.2023**

**Read the following**

1. A.P. Education Act, 1982 (Act 1 of 1982).
2. G.O.Ms.No.117, SE (Ser.II) Department, dated: 10.06.2022.
3. G.O.Ms.No.128, SE (Ser.II) Department, dated: 13.07.2022.
4. From the CSE, e-file No. ESE02-14/11/2022-EST4-CSE.
5. G.O.Ms.No.47, SE (Ser.II) Department, dated: 10.06.2022.

*******

**ORDER:-**

In continuation of G.O. 5th read above, the Finance (HR-II) Department U.O. No.HROPDPP(TRPO)/168/2023 (Computer No. 2120058), dated.06.08.2023 is related to the Andhra Pradesh Teachers (Regulation of transfers) Rules, to ensuring of subject teachers in the Pre-High School, High Schools & High School Plus and the required number of teachers in Foundational' Schools, Foundational School Plus.

2. The Commissioner of School Education, is therefore, requested to take further necessary action accordingly, in the matter.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**PRAVEEN PRAKASH**
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

**వివిధ పాఠశాలల్లో రీ-అపార్షన్‌మెంట్ నిబంధనల ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

School Education - Norms for re-apportionment of teaching staff under various managements viz., Governemnt, Zilla Parishad/ Mandal Praja parishad Schools - Orders issued - Continuation - Orders - Issued.

**SCHOOL EDUCATION (Services-II) DEPARTMENT**

**G.O.Ms.No.70** **Dated: 08.08.2023**

**Read the following**

1. G.O.Ms.No.117, SE (Ser.II) Department, dated: 10.06.2022.
2. From the Commissioner of School Education, Lr.Rc.No. ESE02 - 13/90/2021-EST 3-CSE-Part(6), dated: 08.07.2022.
3. G.O.Ms.No.128, SE (Ser.II) Department, dated: 13.07.2022.

*******

**ORDER:-**

In continuation of G.O's 1st & 3rd read above, the Finance (HR-II) Department U.O. No.1778011/HR-II/FIN0l-HR0PDPP(RRD)/97 /2022, dated.06.08.2023 is related to the norms for re-apportionment of teaching staff under various managements viz., Government, Zilla Parishad/ Mandal Praja parishad Schools.

2. The Commissioner of School Education, is therefore, requested to take further necessary action accordingly, in the matter.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**PRA VEEN PRAKASH**
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

**డిఎస్‌సి 1998 ఉపాధ్యాయుల పునర్ నియామకాల ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

School Education - DSC-1998 Contract Teachers -(i) Appointment of (4,534) DSC-1998 qualified candidates as Secondary Grade Teachers on contract basis with Minimum Time Scales and (ii) Renewal of the services of the DSC-1998 contract teachers for the academic year, 2023-2024, for a period of 11 months with effect from 01.06.2023 to 30.04.2024 with a break of one month, in principle as 'no work-no pay' - Continuation - Orders - Issued.

**SCHOOL EDUCATION (SERVICES- I) DEPARTMENT**

**G.O.Ms.No:71** **Dated:09/08/2023.**

**Read the following:**

1. G.O.Ms.No.27, S.E.(Exams) Deptt, dated:15.03.2023.
2. From the CSE, Lr.Re.No. ESE02-20/24/2021-RECTMT- ESE 3, dtd.10-06-2023.
3. G.O.Rt.No.98, S.E.(Ser.I) Department, dated: 13.06.2023.
4. Govt Memo No.2107990/Ser.-I/A2/2023, dt:22.06.2023.

****

**ORDER:**

In continuation of G.Os 1st and 3rd read above, the Finance (HR-II) Department, U.O. No. 2157008/HR-II/FIN0l-HR0PDPP(OCE)/106/2023, dated.08.08.2023 is related to (i) appointment of (4,534) DSC-1998 qualified candidates as Secondary Grade Teachers on contract basis with Minimum Time Scales and (ii) renewal of the services of the DSC-1998 contract teachers for the academic year, 2023-2024, for a period of 11 months with effect from 01.06.2023 to 30.04.2024 with a break of one month, in principle as 'no workno pay', for smooth running of academic class work and administrative works in the Schools is agreed in the Finance Department.

2. The Commissioner of School Education, shall take further necessary action accordingly, in the matter.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**PRAVEEN PRAKASH**
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

**53 డివైఇఓ పోస్టులను, 74 డివైఇఓ పోస్టులుగా రీస్ట్రక్చర్ చేస్తూ తగిన సూచనల ఉత్తర్వులు**

**PROCEEDINGS OF THE COMMISSIONER OF SCHOOL EDUCATION, A.P.::AMARAVATI**

**Present: Sri S. Suresh Kumar, I.A.S.**

**Rc.No. ESE02-11024/13/2023-EST 1-CSE Dt:7/8/2023**

**Sub:** School Education – Restructuring of the existing 53 Educational Divisions in the restructured Districts in to 74 Educational Divisions on par with 74 Revenue Divisions – Strengthening of divisional supervisory structure of School Education Department in districts – Re-appropriating the existing Deputy Educational OfcereDy.E.O. posts in district ofces to ensure @ one Deputy Educational Officer post to each of the 74 Revenue Divisions – Copy communicated – Certain instructions issued.

**Ref:-** G.O. Ms. No. 56 SE eSer.-1. Dept., dated 20-06-2023.

***

**ORDER:**

While communicating a copy of the reference cited, all the District Educational Ofcers in the state are informed that, the Government have issued orders to restructure the existing e53. Educational Divisions into e74. Educational Divisions in the restructured districts by re-appropriating the existing Deputy Educational Ofcer eDy.E.O. posts in district offices to ensure @ one Deputy Educational Ofcer post to each of all the 74 Revenue Divisions, to strengthen the divisional supervisory structure of School Education Department in the districts, as carved out in the following manner, duly modifying the nomenclature of the Deputy Educational Ofcer eZilla Parishad. as Deputy Educational Officer in Education Department:

| | |
|---|---|
| i. Existing Dy. E.O posts in School Education cadre | 50 |
| ii. Existing Gr-I HM Posts eequivalent cadre of the Dy.E.O,. in the State School Education cadre | 08 |
| iii. Dy. E.O posts in existing ZP Divisions in School Education cadre | 13 |
| iv. Dy.E.O eAgency. posts in the Tribal Welfare cadre | 03 |
| **Total No. of Dy.E.O. posts available for the proposed (74) Educational Divisions on par with revenue divisions** | **74** |

The list of district wise restructured Educational Divisions and attached Mandals is annexed herewith for taking further necessary action. Further, all the District Educational Ofcers in the State are instructed to take the following steps in consultation with the respective RJDSEs for the smooth implementation of the Government Orders:

(a) the existing 42 Educational / Revenue divisions will continue to function normally.

(b) to submit necessary proposal in consultation with the respective RJDSEs for mapping 11 Educational divisions, which are located in other than the Revenue divisions with the nearby Revenue divisions.

(c) to submit necessary proposal in consultation with the the respective RJDSEs duly identifying suitable **nearby ofcers** eDy.E.O./Qualifed A.D for placing them in FAC to the 21 new Educational divisions.

Further, all the District Educational Ofcers in the State are also instructed to follow the guidelines given hereunder:

1. To depute the Non-teaching staf as the supporting staf to the DyEOs in all the above 74 Educational divisions, wherever required with all the available sources eaided/ DIET etc..
2. Identify suitable accommodation in the Divisional headquarters, preferably in the Subcollector/ RDO ofces or in the madal educaiton ofce in the divisional HQ mandal

The DEOs are directed to submit the **required proposals** in the matter **within two days** so as to issue further necessary orders in this regard.

**Encl:** Annexure

**S Suresh Kumar**
Commissioner of School Education

***

**జిఓ 117కు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అంగీకారం తీసుకొనవలసిందిగా ఖజానా శాఖ డైరక్టర్ లేఖ**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**DIRECTORATE OF TREASURIES AND ACCOUNTS**

**From:**
The Director of Treasuries and Accounts,
1st floor, iidhi hhaaan, hehind AIIIn
building, IT Iark, Mangalagiri, AI – 522503

**To:**
The Commissioner of School
Education, h block, Anjaneya Towers,
Ibrahimpatnam, AI - 521 456

**Lr.No: File 02-18069/154/2023-H SEC-DTA Dt.8/8/2023**

Sir,

**Sub:** PS – T&A Department – School Education - Re-apportionment of teaching staff basing on enrolment - Reg

**Ref:** 1. G.O.Ms.io.117, S.E.(SER.II), dated 10-06-2022.
2. Your letter Lr.Rc.io.32022/6/2023-(AnnOUiTS) EST3-CSE dated 25-07-2023

****

In response to the letter 2nd cited, it is requested to obtain the concurrence of Finance department for the GO 1st cited for taking further necessary action.

This is for information.

Yours faithfully,
**N. Mohana Rao**
Director of Treasuries and Accounts

***

## 464 అప్‌గ్రేడెడ్ హైస్కూళ్ళకు డిడిఓ కోడ్స్ కేటాయించవలసిందిగా పాఠశాల విద్యాశాఖ కమీషనర్ లేఖ

### GOVERNMENT OF ANDHRA PRADESH SCHOOL EDUCATION DEPARTMENT

| From | To |
|---|---|
| **S.Suresh Kumar, I.A.S.,** | The Director of Treasuries |
| Commissioner of S.E., | and Accounts, 1st Floor, |
| "B" Block, Anjaneya Towers, | NidhiBhavan, Behind APIIC |
| Ibrahimpatnam, Vijayawada, | Building, IT Park, Mangalagiri |
| Andhra Pradesh. | Guntur, A.P.-522503. |

**Lr.Rc.No.32022/6/2023-(ACCOUNTS) EST3-CSE Dt:08/08/2023**

Sir,

**Sub:** School Education – Re-apportionment of teaching staf basing on the enrolment –Creation of DDO codes to the upgraded High Schools & deletion of some existing DDO codes **-** Request **-** Regarding.

**Ref:**
1. G.O.Ms.No.117, S.E.(Servises.II) Deptt, Dt:10.06.2022.
2. G.O.Ms.No.128, S.E.(Ser.II) Deptt, Dt:, Dt:13.07.2022.
3. G.O.Ms.No.154, S.E.(Ser.I) Deptt, Dt:16.09.2022.
4. G.O.Ms.No.47, S.E.(Ser.II) Deptt, Dt:22.05.2023.
5. This ofce Lr.Rc.No.32022/6/2023-(ACCOUNTS) EST3-CSE, Dated:25.07.2023.
6. G.O.Ms.No.69, S.E.(Ser.II) Deptt, Dt:08.08.2023.
7. G.O.Ms.No.70, S.E.(Ser.II) Deptt, Dt:08.08.2023.
8. Your letter Lr.No:FIN02-18069/154/2023-H SEC-DTA, Dated:08.08.2023.

******

In response to the letter in the reference 8th cited, I wish to inform that the Government, vide G.O.Ms.No.69, SE (Ser-II), Dept., dated.08.08.2023 and G.O.Ms.No.70, SE (Ser-II), Dept., dated.08.08.2023, has obtained Finance concurrence to the G.O.Ms.No.117, SE (Ser.II) Dept., dated.10.06.2022, G.O.Ms.No.128, SE (Ser.II) Dept., dated.13.07.2022 and G.O.Ms.No.47, SE (Ser.II) Dept., dated.22.05.2023.

I, therefore, herewith enclose the copies of the GOs in the references 6th & 7th cited, along with details in the prescribed format. I request you to create 464 new DDO codes (i.e., 451 High schools which new Headmaster Gr.II post has been allotted (due to increase in enrolment) as per the G.O.Ms.No.117, SE (Ser.II) Dept., dated.10.06.2022, G.O.Ms.No.128, SE (Ser.II) Dept., dated.13.07.2022, and 13 DDO codes to the newly created Mandal Educational Ofcers-I as per G.O.Ms.No.154, dt 16.9.2022) and to delete the 373 DDO codes where the Headmaster post was withdrawn (due to decrease in enrolment), to facilitate timely salary processing for afected teachers.

**Encl:** As above.

Yours faithfully,
**Muvva Ramalingam**
for Commissioner of School Education

***

## ఉపాధ్యాయుల సర్దుబాటు సూచనల ఉత్తర్వులు

### PROCEEDINGS OF THE COMMISSIONER OF SCHOOL EDUCATION :: A.P.:: AMARAVATI

Present: **Sri S Suresh Kumar, I.A.S.,**

**Rc.No.ESE02-13/90/2021-EST3-CSE-Part(5) Dt:13/08/2023**

**Sub:** School Education **-** Academics – Work Adjustment of Subject Teachers/SGTs as per requirement in the Schools in all managements i.e.,Govt/ZPP/MPP/ Municipal including High School plus– Certain instructions -Issued.

**Read:**
1. G.O.Ms.No.84, SE (Prog.II)Dept., dt:24.12.2021.
2. G.O.Ms.No.85, SE (Prog.II)Dept., dt:24.12.2021.
3. G.O.Ms.No.117, SE (Ser.II)Dept., dt:10.06.2022.
4. G.O.Ms.No.128, SE (Ser.II)Dept., dt:13.07.2022.
5. G.O.Ms.Mo.47 SE(Ser.II) Dept, dt:22.05.2023.
6. G.O Ms.No. 60 SE(Ser.II) Dept, dt: 23.06.2023.

***

**O R D E R:**

The attention of all the District Educational Ofcers in the state (erstwhile) are invited to the references read above wherein rationalization of teachers was completed based on the previous academic year enrolment i.e., as on 31.08.2022. Further, it was observed that adverse news articles are being published in the daily newspaper regarding the defciency of teachers in some schools after completion of teacher transfers and issuance of promotions.

Accordingly, all the District Educational Ofcers in the state (erstwhile) have submitted the details of Need/Surplus teachers in the State in all managements i.e.,Govt/ZPP/ MPP/ Municipal including High School plus based on **31.07.2023** enrolment as per the above mentioned G.Os.

Therefore, all the District Educational Ofcers in the State (erstwhile) are instructed to depute the teachers to the needy schools with the prior approval of the following committee.

a. District Magistrate & Collectors (Erstwhile districts) - Chairperson
b. District Magistrate & Collectors (New districts) - Co-Chairperson
c. District Educational Ofcer (Erstwhile Districts) - Convenor.
d. District Educational Officer (new Districts) - Member

Further, it is informed that, if any surplus School Assistants are available, they shall be adjusted in High School Plus based on need.

Further, in case of non-availability of School Assistants, qualifed surplus SGTs may be deputed to teach the concerned subjects for Pre-High Schools and High Schools. The priority on adjustment of teachers shall be as follows:

i. Within School Complex.
ii. Within mandal.
iii. Adjacent mandal.
iv. Within the division.
v. Adjacent division.

vi.Intra Management.

Further it is informed that, while drafting surplus teachers to the needy schools the following guidelines should be followed.

a. First preference to the schools where no Subject teacher or SGT available.

b. Don't depute upland area/ agency area surplus teachers to plain areas.

c. If any surplus teacher working in plain area given willingness to work

in upland area/ agency area, his/her request should be considered based on the need.

d. If there are no surplus teachers in Municipal Schools, then identifying the surplus Teachers in Government/ ZPP/ MPP Management shall be adjusted them into the needy Municipal schools preferably within Mandal or adjacent Mandals and vice-versa.

e. Subject teachers shall be available in all High School plus and High Schools after completion of work adjustment exercise.

Further, all the District Educational Ofcers in the state (erstwhile) are requested to submit the details of teachers adjusted as per the above exercise in the following proforma on or before **18.08.2023** to this office.

| S. No | Name of the district | Details of the school where teachers were adjusted. | No. of teachers deputedunder work adjustment |
|---|---|---|---|
| | | | |
| | | | |

The above instructions should be followed scrupulously without any deviation. Any adverse news items published regarding defcit of teachers in High School plus, High schools and regular SGTs in Foundation and Foundation plus schools, the concerned District Educational Ofcer will be held responsible and stringent action will be taken against them as per CCA Rules.

Top Priority should be given to this item of work.

**S Suresh Kumar**

Commissioner of School Education

***

## సబ్జెక్టు టీచర్ల నియామకాలపై సూచనల ఉత్తర్వులు

## PROCEEDINGS OF THE COMMISSIONER OF SCHOOL EDUCATION :: A.P.:: IBRAHIMPATNAM

Present: Sri **S.Suresh Kumar,** I.A.S.,

**Rc.No.ESE02-14/11/2022-EST4-CSE-Part(2) Dt:16/08/2023**

**Sub:** School Education – Ensuring of subject teachers in the Pre-High Schools, High Schools & High School Plus and required number of teachers in Foundational Schools and Foundational School Plus – The Andhra Pradesh Teachers (Regulation of Transfers) Rules – Certain instructions issued – Regarding.

**Read:**1) G.O.Ms.No.47, School Education (Ser.II) Dept., Dt:22.05.2023.

2) This office Procgs.Rc.No.ESE02-14/11/2022-EST4-CSE, Dt:22.05.2023.

3) This office Procgs.Rc.No.ESE02-14/11/2022-EST4-CSE, Dt:07.06.2023.

4) Transfers Orders generated for Headmasters (Gr.II), School Assistants and Secondary Grade Teachers in the State.

5) This office Procgs.Rc.No.ESE02-14/11/2022-EST4-CSE, Dt:10.06.2023.

6) This office Procgs.Rc.No.ESE02-14/11/2022-EST4-CSE, Dt:13.06.2023.

7) Hon'ble Minister for Education conveyed a meeting with all Teacher Associations on 08.08.2023.

8) This office Procgs.Rc.No.ESE02-13/90/2021-EST3-CSE-Part(5), Dt:13.08.2023.

***

**ORDER:**

All Regional Joint Director of School Education and District Educational Officers in the state are aware that, certain instructions were issued for relieving and joining of Headmasters (Gr.II)/School Assistants (SAs)/Secondary Grade Teachers (SGTs) who were effected by transfers, 2023 vide ref 5th read above.

It is observed that, almost all Headmasters (Gr.II)/ Teachers are reported to their transferred places except 400 SAs & SGTs due to the lack of substitutes.

Therefore, all Regional Joint Director of School Education and District Educational Officers in the State are hereby instructed to relieve those teachers with immediate effect who were effected by transfers in 2023 but were not relieved due to no substitute. Further, they are instructed to issue work adjustment orders to those teachers to the the same school (i.e., where the individual was relieved from), in case if there is a need in the school. This arrangements are to be done as there is a need to ensure smooth conduct of instruction until regular teacher/subject teacher alternative arrangements are made. Further, they shall take the necessary steps to claim their salaries at new stations.

**S Suresh Kumar**

Commissioner of School Education

***

## తరగతి గదిలో సెల్‌ఫోన్ వాడకంపై ఆంక్షలు విధిస్తూ మార్గదర్శకాల ఉత్తర్వులు

## PROCEEDINGS OF THE COMMISSIONER OF SCHOOL EDUCATION, A.P.: AMARAVATHI

**Present: Sri S Suresh Kumar I.A.S**

**R.C.No: ESE02/828/2023-SCERT Dated: 27/08/2023**

**Sub:** School Education - SCERT, AP - Restrictions on Use of mobile phones in the classrooms- certain guidelines - Reg.

**Ref:** 1. Feedback from the stakeholders during the workshop on 03-08-2023.

2. Global Educational Monitoring Report - 2023 by UNESCO

***

The mobile phone has emerged as the single electronic gadget that has been consuming class time of some teachers. The social media or other entertainment aspects of mobiles hardly contribute anything towards the syllabus which is to be taught primarily to students in the classrooms. It has been seen that many teachers take mobile phones into the classrooms during teaching hours for their personal use and not for any professional requirement. This diverts teaching time in the classroom to other purposes that are unproductive for the academic improvement of **children.** GSR INFO-www.gsrmaths.in

The Hon'ble Minister for Education, Government of Andhra Pradesh has chaired a meeting on 03.08.2023 regarding consultations on "Promoting Ease of Living through Good Governance and use of technology in Schooling". Among other topics, a detailed discussion took place on the impact of the use of mobile phones in classrooms, in particular, and school premises in general. The general consensus among the teachers, union representatives and education experts was to restrict the use of mobile phones in the classrooms as the negative impact of mobile phones on learning outweighs its utility.

Further, in accordance with the recent UNESCO Report (2023), and recognizing the escalating concerns surrounding the detrimental effects of mobile phone usage on students' academic performance and well-being, it is hereby mandated that all educational institutions within the state enforce immediate and resolute measures to regulate mobile phone usage. The primary objective is to strike a harmonious balance between the benefits of technology and the potential detriments arising from excessive mobile phone usage. Some key points of global Research on the Adverse Effects of Mobile Phones are:

In the contemporary world, mobile phones have garnered an immense user base of 6.378 billion globally, encompassing approximately 80.69% of the global population. The management of smartphone usage presents challenges, particularly within the student demography. Research underscores a plethora of compelling reasons to curtail mobile phone usage. Notably, a study has illuminated the difficulty students encounter in maintaining concentration when studying in close proximity to their phones, even in cases where active usage is absent. Moreover, there is mounting evidence linking smartphone usage to diminished sleep quality, heightened stress levels, and compromised concentration.

Within educational settings, the proliferation of mobile phones raises pertinent concerns, centering around their implications for academic institutions. Principally, these concerns encompass:

**1. Impact on academic performance:**
The influence of mobile phone usage on students' academic performance remains a pivotal concern for educational institutions.

**2. Well-being considerations:**
The potential ramifications of mobile phone usage on the well-being of students necessitate careful examination and management.

**3. Addressing online bullying and safeguarding issues:**
Educational institutions are compelled to address multifaceted challenges posed by online bullying and other related safeguarding matters in the context of mobile phone usage.

**4. Educator Influence and Classroom Dynamics:**
The utilization of mobile phones by educators within the classroom setting has garnered attention for its influence on student engagement. Regrettably, when teachers employ cell phones within the classroom, students' focus is compromised. Furthermore, the adoption of such practices by students as a result of emulation can disrupt educationa I activities, culminating in decreased attentiveness during lessons.

The pervasive impact of mobile phone usage necessitates a judicious approach within educational contexts. As the research illuminates the multifarious challenges posed by these devices, addressing them becomes imperative to safeguard academic performance, student well-being, and the learning environment as a whole.

**Hence, it is here by decided to impose restrictions on the usage of the mobile phones in the classrooms during the instructional hours and the following Guidelines for Regulating Mobile Phone Usage in Educational Institutions are issued:**

1. **Teacher Obligations:**
   a. Henceforth, no teacher shall take mobile phones to the classrooms.
   b. Teachers are prohibited from using mobile phones for personal purposes during instructional hours.
   c. Teachers are required to deposit their mobile phones, set to silent mode, with the Headmaster of the school immediately after marking their attendance in the morning.
2. **Educational Deployment:**
   a. If a teacher intends to utilize a mobile phone for instructional purposes, its incorporation must be meticulously detailed in the lesson plan and should be approved in advance by the headmaster. It should be on the basis of explicitly stated educational objectives.
   b. Any necessity to employ mobile phones as hotspots for educational purposes must be explicitly outlined in the lesson plan and approved by the respective headmaster in advance.

c. If for any unavoidable reasons, mobile phone is required to be taken to the class room for academic or non-academic use by a teacher, prior permission should be taken from the head of the school and valid reasons should be recorded in a register to be maintained for the purpose.

3. **Storage of Mobile Phones:**

a. Under no circumstances are students authorized to bring mobile phones into classrooms.

b. The use of mobile phones by students during class sessions is strictly and unequivocally prohibited.

c. The mobile phones shall be kept stashed in the staff room or in an area ear-marked by the Head of School for this purpose. This place where mobile phones shall be kept could be the head of school room, staff room, the clerk or any other employee whom the head of school may make the custodian thereof.

d. In the event of a genuine emergency, mobile phone can be used with the prior permission of the Headmaster.

**4. Student Restrictions:**

a. Under no circumstances are students authorized to bring mobile phones into classrooms.

b. The use of mobile phones by students during class sessions is strictly and unequivocally prohibited.

**5. Usage of Government-Supplied Devices:**

Government-provided digital devices (including Interactive Flat Panels, Smart TVs, Tablets, etc.) are exclusively designated for educational instruction within the classroom environment and in no case they shall be used for any non-academic activities.

6. **Administrative Responsibilities:**

Administrative tasks necessitating mobile device usage should be concluded prior to or subsequent to instructional hours (i.e. before 9.30 am or after 4 pm). The marking of students attendance though mobile app, MOM and other prescribed activities shall be done prior to the start of instructional hours. If by any chance any such activities have to be done after the start of class, it shall be done only by the Headmaster or the teacher authorised by the HM.

7. **Enforcement of Disciplinary Measures:**

Non-compliance with these directives will be considered with utmost seriousness, leading to appropriate disciplinary measures. If any teacher violates the cell phone usage policy, the following steps shall be taken;

a. **First offence:** The teacher's mobile phone will be confiscated by the HM/Officer and held in the main office until the end of the school day. Before being allowed to pick up their phone at the end of the day, teacher must give an undertaking to not repeat the offence.

b. Second offence: The teacher's mobile phone will be confiscated and held in the main office until the end of the school day. The Mandal Education Officer will be contacted and informed of the refusal to follow the mobile phone policy. Teacher may pick up their phones after discussion with the MEO and a warning.

c. Third offence: The teacher's mobile phone will be confiscated and sent to the District Education Officer. Errant teachers may pick up their phones after discussion with the DEO and recording the same in the service book.

8. **Oversight and Reporting :**

a. Headmasters are tasked with vigilant supervision and adherence to these directives.

b. Any deviations from these instructions must be meticulously documented in the notice book and promptly communicated to inspecting authorities for necessary action.

c. All inspecting officers, whether on regular inspection or surprise inspections, shall ensure to check whether or not compliance of these instructions is being made meticulously. In case of any violation, action against the head of school shall be proposed by the inspecting officer.

d. If any substantive complaint is received from any other person like students or general public that these guidelines are being violated in any campus then the head of school shall be held squarely accountable.

Rigorous implementation of these instructions is of paramount importance to cultivate an optimal learning atmosphere while mitigating the potential negative implications of mobile phone usage on academic accomplishments and students' overall well-being. Wholehearted adherence to these guidelines can ensure a harmonious fusion of technology in education, with an unwavering focus on nurturing the holistic development of our students. DEOs should communicate these instructions to all schools through the MEOs concerned and give wide publicity. They shall also conduct awareness meetings/workshops with teachers to help smooth implementation of these directions.

Dedicated cooperation and adherence to these guidelines would be profoundly appreciated. Collective attempts can forge an educational environment that harnesses the positive attributes of technology while safeguarding the well-being of students.

**S Suresh Kumar**
COMMISSIONER OF SCHOOL EDUCATION

***

# యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



శ్రీకాకుళం




పాడేరు



కాకినాడ




తూర్పుగోదావరి



పశ్చిమగోదావరి



పల్నాడు



బాపట్ల



ప్రకాశం




తిరుపతి



చిత్తూరు



నంద్యాల




కర్నూలు



అనంతపురం



సత్యసాయి



రాష్ట్ర కేంద్రం

RNI : APMUL/2019/80460 VOL - 4 ISSUE - 09 KRISHNA/VIJAYAWADA PAGES - 36 Date of Pub: 06/09/2023 Date of Posting : 11,12/09/2023 Licence No.D/VJ/159/2021-23

# జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు



పార్వతీపురం (మన్యం)




తూర్పుగోదావరి



పశ్చిమగోదావరి



కృష్ణా



ప్రకాశం



తిరుపతి




చిత్తూరు



నంద్యాల



కర్నూలు



సత్యసాయి




ఏలూరు




నెల్లూరు



తిరుపతి

TO

______________________________

______________________________

______________________________